నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం డిసెంబర్ 28, 2024

వరంగల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్‌కు సన్మానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

బీసీ సాధికారత సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మున్నూరు కాపు భవనంలో ఇటీవల వరంగల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన కొరివి పరమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపు యువత రాజకీయాలతో పాటు అన్ని రంగాలలో ముందుండి కాపు కులస్తులకు సహాయ పడాలన్నారు. అనంతరం వరంగల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్ మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అందరికి అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో నాయకులు జూపల్లి వెంకటేశ్వరరావు ,కిరణ్, అంజలి యాదవ్ హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ వాసు కుమార్ వేములవాడ టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు బీసీ సాధికారిత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్‌లో మారిన రాజకీయ ముఖచిత్రం

పార్లమెంటు ఎన్నికల్లో హస్తం హవా..
ప్రజాపాలనలో రాజకీయ వలసలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2024 సంవత్సరంలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మట్టికరిపించిన కాంగ్రెస్ పార్టీ 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌ను దెబ్బతీసి రెండు పార్లమెంటు నియోజకవర్గాలు వరంగల్, మహబూబాబాద్‌లలో భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇదిలావుంటే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర మున్సిపాలిటీలలోనూ మేయర్, కార్పొరేటర్లు, మున్సిపల్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ ముఖచిత్రం మారింది. 12నియోజకవర్గాల్లో 10నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలవగా, బీఆర్ఎస్ రెండు నియోజకవర్గాలు స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల్లో మాత్రమే గెలవడం గమనార్హం.

పార్లమెంటు ఎన్నికల్లో హస్తం హవా..

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. వరంగల్ పార్లమెంటు (ఎస్సీ) నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య తన సమీప బిజెపి ప్రత్యర్థి అరూరి రమేష్‌పై 2.20 లక్షల భారీ మెజార్టీతో విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పార్లమెంటు ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరి పార్లమెంటు నియోజవర్గంలో పోటీ చేశారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్‌కుమార్ మూడోస్థానానికి పరిమితమయ్యారు. ఇక్కడ విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యక 5 లక్షల 81 వేల 294 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి అరూరి రమేష్‌కు 3లక్షల60వేల 955 ఓట్లు వచ్చాయి. మూడోస్థానంలో వున్న బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్‌కుమార్‌కు 2లక్షల 32 వేల 33 ఓట్లు వచ్చాయి. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికలనంతరం అనూహ్యమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి.

శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12అసెంబ్లీ నియోజక వర్గాల్లో బీఆర్ఎస్ కేవలం రెండు నియోజకవర్గాల్లో మాత్రమే గెలిచింది. ఇందులో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి కడియం శ్రీహరి విజయం సాధించగా, జనగామ నియోజకవర్గం నుండి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. పార్లమెంటు ఎన్నికల్లో 'కడియం' కుమార్తె డాక్టర్ కడియం కావ్యకు బీఆర్ఎస్ టికెట్ ప్రకటించింది. దీంతో ఆ పార్టీ టికెట్‌నాశించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బీఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరారు. ఇదే క్రమంలో అనూహ్యంగా డాక్టర్ కడియం కావ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి తన తండ్రి కడియం శ్రీహరితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో బీఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలింది. ఈ నేపథ్యంలో డాక్టర్ కడియం కావ్యకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో అభ్యర్థిత్వాన్ని ప్రకటించింది. మహబూబాబాద్ పార్లమెంటు (ఎస్టీ) నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తన సమీప బీఆర్ఎస్ ప్రత్యర్థి మాలోత్ కవితపై 3.49 లక్షల భారీ మెజార్టీతో విజయం సాధించారు. బిజెపి అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ మూడోస్థానంతో సరిపెట్టుకున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌కు 6 లక్షల 12 వేల 774 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితకు 2 లక్షల 63 వేల 609 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్‌కు 1 లక్షా 10 వేల 444 ఓట్లు వచ్చాయి.



'గ్రేటర్'లో వలసలు

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ సమీకరణలు పూర్తిస్థాయిలో మారాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ గుండు సుధారాణితో పాటు, మెజార్టీ బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. అంతేకాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు సైతం కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో స్థానికంగా పనులు కావాలంటే అధికార కాంగ్రెస్‌లో చేరడమే తప్పా మరో మార్గం లేదని భావించి వీరంతా కాంగ్రెస్‌లో చేరిపోయారు.

పతనావస్థలో బీఆర్ఎస్

శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 సెంబ్లీ నియోజకవర్గాల్లో కేవలం రెండు నియోజకవర్గాల్లోనే బిఆర్ఎస్ గెలవగా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం ఆ పార్టీని చావుదెబ్బతీసింది. బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య సైతం ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. మరికొంత మంది బిఆర్ఎస్ నేతలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్న క్రమంలో కాంగ్రెస్ హైకమాండ్ వలసలకు చెక్ పెట్టింది. దీంతో చేసేది లేక కాంగ్రెస్‌లో చేరాలనుకున్న పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు బిఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారు.

రాష్ట్రస్థాయి పదవుల్లో జిల్లా నేతలు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలకు అత్యంత ప్రాముఖ్యత లభిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి సీఎంకు సలహాదారులుగా నియమితులయ్యారు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ విప్‌గా ఎంపికయ్యారు. పలువురు కాంగ్రెస్ నేతలకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మెన్ పదవులు అలరించాయి. మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్యను రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్‌గా నియమితులయ్యారు. ఎండి రియాజ్ రాష్ట్ర గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్‌గా ఎంపికయ్యారు. జంగా రాఘవరెడ్డి రాష్ట్ర ఆయిల్ సీడ్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మెన్, పొదెం వీరయ్య అటవీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, బెల్లయ్యనాయక్ గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్, అయితా ప్రకాశ్‌రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మెన్‌గా నియమితులయ్యారు. 'కుడా' ఛైర్మెన్‌గా ఇనగాల వెంకట్రాంరెడ్డి నియమితులయ్యారు. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పదేళ్ల తర్వాత రాజకీయ ముఖచిత్రం పూర్తిస్థాయిలో మారింది.



ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరాలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రజా కళలను కాపాడుకోవాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా నిర్మాణ బాధ్యులు గన్నారపు రమేష్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ప్రారంభమైన తెలంగాణా ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరాల కార్యక్రమానికి రమేష్ హాజరై మాట్లాడారు. సమాజానికి కళలు జీవితంలో అంతర్భాగమేనని, అంతరించిపోతున్న ప్రజా కళలను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పల్లె సుద్దులు గొల్ల సుద్దులు ఉగ్గు కథ బుర్రకథ పద్య నాటకాలు నాటకాలు అంతరించి పోతున్న తరుణంలో కళాకారులను వెలికి తీసి అభ్యుదయ భావాలు గల దేశభక్తి ఇమిడించి దుష్ప్రవర్తన వైపు వెళ్లకుండా యువతను మంచి మార్గంలో నడిపించే ఉద్దేశంతో ఈ శిక్షణ శిబిరాలు ఉపయోగపడుతాయని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు దామెర విజేయ్‌కుమార్ అలియాస్ కృష్ణ, శిక్షణ తరగతుల జిల్లా ఉపాధ్యక్షురాలు బత్తుల సుప్రియ, నామోజు వెంకటాద్రి, ఎండీ మున్నీ, కడమంచి చిన్న యాదగిరి, బోళ్ల వసంత, కుంట శాంతి, అమ్ముడాల సుమలత, జన్ను హరిబాబు, ముద్రబోయిన సాంబయ్య, ముత్యం శ్రీలత, నేరేడు రజిత, గుర్రాల మమత, జాడి శ్రీకన్య, కామెర విమల తదితరులు పాల్గొన్నారు.



అక్రమ కట్టడాలను తొలగించడానికి సహకరించండి

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టడానికి అక్రమ కట్టడాల తొలగింపుకు సహకరించాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కోరారు. శుక్రవారం పట్టణంలోని 18వ వార్డులో వార్డు కౌన్సిలర్ బత్తిని రాజేందర్‌తో కలిసి రామానంద్ సందర్శించారు. పలు అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైయినేజీ కాల్వల నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులు ముందుకు సాగడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డుకు సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. పట్టణాభివృద్ధికి సహకారం అందజేస్తేనే వివిధ అభివృద్ధి పనులు సవ్యంగా సాగుతాయన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్థానిక కౌన్సిలర్‌లతో సమన్వయం చేసుకొని డ్రైయినేజీ కాల్వలు, సీసీ రోడ్డు పనులు సాగడానికి చర్యలు చేపట్టాలన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఆరెపల్లి విద్యార్థులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని ఆరెపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం వెంకన్న, పీడి పూజారి అశోక్‌బాబు శుక్రవారం తెలిపారు. ఈ నెల 18న వరంగల్ నగరంలోని చింతల్ మైదానంలో జరిగిన సీఎంకప్ జిల్లాస్థాయి పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్.కె యాస్మిన్, బి శ్రీవాణి అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 28నుండి 31వ తేదీ వరకు మెదక్‌లో జరిగే సీఎం కప్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు.





బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ గ్రామంలో తక్కలపల్లి వేంకటేశ్వరరావు (కారోబార్) తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వరంగల్ ఏఎంసి మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగేందర్‌రావు, బోయినపల్లి దేవేందర్‌రావు, గుండారపు సతీష్‌రావు, నల్లపుఅశోక్, దుడ్డు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-సంగెం

పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన యూత్ నాయకులు చింతిరెడ్డి భరత్‌రెడ్డి తండ్రి మాధవరెడ్డి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం చల్లా ధర్మారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ మాజీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, సీనియర్ నాయకులు చింతిరెడ్డి బుచ్చిరెడ్డి, దొనికల మల్లయ్య, పూజారి గోవర్ధన్‌గౌడ్, గాయపు భాస్కర్‌రెడ్డి, ధర్మారెడ్డి, మిల్కూరి రామచంద్రారెడ్డి, సంపత్‌రెడ్డి, చొల్లేటి రాజ్, మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

జోనల్ క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట జోనల్‌స్థాయి కబడ్డీ టోర్న మెంట్ సెలక్షన్ (వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల) అండర్-16 బాలురు,బాలికల కబడ్డీ క్రీడోత్స వాలు ఈ నెల 29న జరుగుతు న్నాయని ఈ క్రీడలను విజయవంతం చేయాలని వర్ధన్నపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ సాబీర్‌అలీ, ప్రధాన కార్యదర్శి నాగేల్లి రవీందర్ కోరారు. పట్టణంలోని డాక్టర్ వంగల రాజానరేందర్‌రెడ్డి వెంకటేశ్వర మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వెనకాల క్రీడా మైదానంలో కబడ్డీ క్రీడాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడలను విజయవంతం చేయాలని వారు కోరారు.

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేసి, జీతాలు పెంచాలి

- వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-సంగెం

గ్రామపంచాయితీలలో పనిచేసే కార్మికులకు పర్మినెంట్ చేసి, జీతాలు పెంచాలని మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన సిబ్బంది, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ఎంపీడీఓకి వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం సంగెం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జీపి కార్మికులు నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. జీవో నెంబర్ 51ని సవరించి, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి, కేటగిరీల వారిగా వేతనాలను పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్డ్ బెనిఫిట్‌గా 5లక్షలు చెల్లించాలని, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ జాక్ అధ్యక్షులు అధ్యక్షులు పోషాల రమేష్, ఉపాధ్యక్షులు వల్లేం సుధన్ రెడ్డి, నరేందర్ కార్యదర్శి సుమన్, గౌరవాధ్యక్షులు అప్పల గణేష్, దొనికల వెంకన్న, రవి, దశరథం, రాజమౌళి, అనీఫ్, తదితర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



ఖానాపురం : తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పచాయతీ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీసం వేతనాలను అమలు చేయాలని ఆ సంఘ మండల అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్ పాష అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సమ్మె ప్రారంభించారు. ముందుగా భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న కాలంలో సమ్మెను ఉధతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బోడ వీరన్న, ప్రధాన కార్యదర్శి జి బిక్షపతి, కార్యదర్శి విజయ్ కుమార్, మండల మహిళా అధ్యక్షులు కోడూరి వెంకటమ్మ, శాంతమ్మ, యాకోబి, మాణిక్యం, కుమారస్వామి, బిక్షపతి, రవీందర్, రాములు, పాపయ్య నరసయ్య, పార్వతమ్మ, ప్రసన్న, మరియమ్మ శైలజ, కవిత, కనకయ్య, మోహన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్‌దారులను మోసం చేస్తున్న సీఎం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి

2000పెన్షన్ 4000 చేస్తా, వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తా అని చెప్పి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి వచ్చే నెల నుంచి ఇచ్చిన హామీని తప్పకుండా అమలు చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని గట్టికల్ గ్రామంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వద్ధులకు దుప్పట్లు పంచారు.ఈ సందర్భంగా వృద్ధులు రెండు వేల పెన్షన్ మాత్రమే వస్తుందని ఎర్రబెల్లి దయాకర్ రావుకు చెప్పుకుంటూ వారి గోడును వెలవిచ్చుకున్నారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా పెన్షన్ డబ్బులను పెంచకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులను, వికలాంగులను మోసం చేస్తున్నాడన్నారు. గౌరవప్రదమైన ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుని మోసం చేయడం పద్ధతి కాదని హితవుపలికారు. వచ్చే నెల నుండి పెన్షన్ డబ్బులు పెంచకుంటే వృద్ధులు, వికలాంగులతో నిరసన కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్, ఆకుల సురేందర్ రావు, మండల ఉపాధ్యక్షుడు ఎండి నాయిమ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కుల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సర్వే ద్వారా సమగ్ర సమాచారం సేకరించాలి

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

సర్వే ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్దిదారులు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సంబంధిత సమాచారాన్ని సేకరించి ఆప్ ద్వారా నమోదు కోసం 29వ డివిజన్ గాంధీబొమ్మ ప్రాంతంలో కొనసాగుతున్న సర్వే తీరును మేయర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థ వంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో 66డివిజన్‌ల వ్యాప్తంగా కాశీబుగ్గ, ఖాజీపేట సర్కిళ్ల పరిధిలలో సర్వే నిర్వహించి లబ్దిదారుల ఎంపిక కోసం సూచించిన ధృవ పత్రాలను సమగ్ర పరిశీలన చేసి సంబంధిత సమాచారాన్ని ఆప్ ద్వారా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆయా డివిజన్‌ల వార్డు ఆఫీసర్లు ఆర్‌పిలు నమోదు చేస్తారని, ఇందుకోసం వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి వాస్తవ సమాచారం అందజేయాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టీఎంసీ రమేష్, ఆర్‌ఐ విజయ్, సిఓ రజిత, ఆర్‌పిలు షర్మిల, సునీత లక్ష్మి, అరుణ మంజుల పద్మ, మాధవి, రమ తదితరులు పాల్గొన్నారు.





మండల రజక కమిటీ ఆర్థికసాయం

నవతెలంగాణ-సంగెం

మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన చాపర్తి సత్యమ్మ ఇటీవల మృతి చెందారు. మృతురాలు కుటుంబానికి మండల రజక కమిటీ పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు మునుకుంట్ల మోహన్, మండల అధ్యక్షులు బొడ్డుపెల్లి వెంకట్రాజం, మండల ఉపాధ్యక్షులు అల్లునూరి రమేష్, కోశాధికారి బొడ్డుపల్లి రాములు, ప్రధాన కార్యదర్శి బర్ల సుమన్, మండల కమిటీ గౌరవ సలహాదారులు గట్టికొప్పుల బద్రీనాథ్, చాపర్తి శ్రీనివాస్, గ్రామ రజక సంఘం అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.



ఉచిత గర్భ కోశ పశువైద్య చికిత్స శిబిరం

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య అన్నారు. మండలంలోని కట్రియాల గ్రామంలో జిల్లా పశు గణాభివద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహంచారు. దమ్మన్నపేట పశువైద్య అధికారి డాక్టర్ మలోత్ రాజేందర్‌నాయక్ హాజరై పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట గోపాలమిత్ర సూపర్వైజర్ ఏంపటి రాజేశ్వర్‌రావు, గోపాలమిత్రులు, మల్లెపాక సంపత్, గోపాల్,గుజ్జరి రాజు, మైదం రజిత, పాడి రైతులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ గ్రామంలో దండంపల్లి నీలమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో శుక్రవారం పర్వతగిరి మండల దళిత వివిధ పార్టీ నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత జంగిలి బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దబ్బేట నరసయ్య, మాసాని యాకూబ్, జిల్లా కనకయ్య, బొట్ల కనకరాజు, తాళ్ల రమేష్, బిఆర్ఎస్ నాయకులు జీడి గట్టయ్య మాజీ ఎంపీటీసీ డబ్బేట యాలాద్రి, జంగిలి భాస్కర్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా ధర్మయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శనివారం | డిసెంబర్ 28, 2024 | www.navatelangana.com

సమ్మె శిబిరం వద్ద మాజీ పీఎంకు ఘననివాళి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు గత 22 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న సందర్భంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి. షఫీ,డి.శ్రీధర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతిచెందడంతో ఆయనచిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించి మౌనదీక్షను చేసి, దేశానికి ఆయన చేసిన సేవలని కొనియాడారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ డిమాండ్ అయిన సమగ్ర శిక్షను విద్యాశాఖలో విలీనంచేసి తక్షణమే తమ సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు పేస్కేల్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఎంప్లాయిస్ అసోసియేషన్, టిసిఆర్పిఎ రాష్ట్ర బాధ్యులు మొగిలిచర్ల శ్రీనివాస్, రఘు, కే క్రాంతికుమార్, జ్యోతి, మనోజ శ్రీనివాస్, స్వాతి, హిమసాగర్,రాజ్‌కుమార్ వెంకటేష్, జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రాణహాని ఉంది ... రక్షణ కల్పించండి..

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని పులుకుర్తి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ దండు సుదన్ నుండి తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని గ్రామానికి చెందిన రైతు పెరుక సత్యం అన్నారు. శుక్రవారం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ తన వ్యవసాయ భూమిని గత రెండేళ్లుగా ట్రాక్టర్ డ్రైవర్ సుదన్ దుక్కులు దున్నుతూ ఎప్పటికప్పుడు డబ్బులు తీసుకుంటున్నాడని. నా వ్యవసాయ భూమి పట్టాదారు పాసుపుస్తకాలు తాకట్టు పెట్టి సుదన్ కొత్త ట్రాక్టర్ కొనుగోలు చేశాడన్నారు. కొద్దికాలం తర్వాత తన వ్యవసాయ భూమిని ఇతర ట్రాక్టర్ డ్రైవర్లుదున్నకుండా అడ్డుకుంటున్నారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులచే తనను భయభ్రాంతులకు గురి చేస్తూ తన పంట పొలం వద్ద కూడా ఇతర వ్యక్తులను పంపి మద్యం తాగించి గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాడని గ్రామంలో తనను చంపుతానని, తనను, తన కుటుంబాన్ని దుర్భాషలాడుతూ తిరుగుతున్నాడని చెప్పారు. దండు సుదన్ తో తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని సత్యం ఆవేదన వ్యక్తం చేశాడు. దామెర పోలీసులు దండు సుదన్ నుండి తనకు, ప్రాణ రక్షణ కల్పించాలని కోరారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-ఆత్మకూరు

అనారోగ్య బాధ భరించలేక మహిళ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆత్మకూరు మండలంలో జరిగింది. మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన ఎండి.మోరునీసా గత నాలుగునెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ పలు హాస్పిటల్లో చికిత్స చేసుకున్న అనారోగ్య సమస్య తీరకపోవడంతో మానసికంగా కంగిపోయి తీవ్ర మనస్తాపంతో బతుకుపై విరక్తి చెంది శుక్రవారం తెల్లవారుజామున అక్కంపేటలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్టు మృతురాలి భర్త ఎండి.ఈజ్జీరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.తిరుపతి తెలిపారు .

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

చేపల వేటకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోని గోపాల్‌పూర్‌లో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఏఎస్ఐ ఉబేదుల్లా, స్థానికుల కథనం మేరకు గడ్డం సంపత్ 50 సంవత్సరాలు, ఆర్టీసీ కండక్టర్ 10 నెలల క్రితం ఉద్యోగం నుండి తొలగించడంతో, ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం చేపల కోసమని గోపాల్పూర్ పెద్ద చెరువు వద్దకు వెళ్లి కనిపించకుండా పోయాడు. శుక్రవారం ఉదయం వెతుకులాడుతుండగా చెరువుకట్టపై అతని చెప్పులు కనిపించడంతో, చెరువులో ఫైర్‌సిబ్బందితో వెతికించగా మృతదేహం లభించింది. భార్యగడ్డం వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మాజీ ప్రధానికి ఘన నివాళి

నవతెలంగాణ-దామెర



భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం ప్రకటిస్తూ కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి మౌనంపాటించి ఊరుగొండ, దామెర గ్రామాల్లో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, బిల్ల రమణారెడ్డి, మాజీ సర్పంచులు జక్కుల రవీందర్, రామచందర్, దుబాసి రాజేందర్, మండల యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, ఏఎంసీ డైరెక్టర్ దామెర శంకర్, దురిశెట్టి బిక్షపతి,పుచ్చకాయల లింగారెడ్డి, కిన్నెర కోటి తదితరులు పాల్గొన్నారు.

న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలో ముల్కనూర్, వంగర , ఎల్కతుర్తి పరిధిలోని అన్ని గ్రామాల యువత ఈనెల 31 రోజున అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని కఠినచర్యలు తప్పవని సీఐ పులి రమేష్ అన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలన్నారు. డిసెంబర్ 31 న రోడ్లపై కేక్ కటింగ్ చేయకూడదన్నారు. ముఖ్యంగా యూత్ పిల్లలు క్రమ పద్ధతిలో ఉండాలని సూచించారు. అందరూ ఆనందంగా వారి వారి ఇంట్లోనే నూతన సంవత్సర సంబరాలు చేసుకోవాలని వివరించారు. ప్రజలకి ఎలాంటి ఇబ్బంది కలిగినా, న్యూసెన్స్ చేసిన కఠిన చర్యలు తప్పవు అని సిఐ తెలిపారు.

గాంధీ విగ్రహానికి వినతి పత్రం

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని మాజీ సర్పంచులు పాత పెండింగ్ బిల్లుల కోసం గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసం గ్రామాలు అభివృద్ధి చెందితేనే మన దేశం అభివద్ధి చెందుతున్న ఉద్దేశంతో గ్రామాలు 2019 - 2024 సంవత్సరంలో మాజీ సర్పంచులు అప్పులు తెచ్చి గ్రామాలను అభివద్ధి చేశారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ భవనాలు, పల్లె ప్రకతి వనాలు, అంతర్గత సిసి రోడ్లు, వీధిలైట్లు, మన ఊరు మన బడి, రైతు వేదికలు, స్మశాన వాటికలు ఇలా ఎన్నో అభివద్ధి పనులు చేస్తే చేసిన పనులకు పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేత ధోరణితో మాజీ సర్పంచ్‌లను ఇబ్బంది పెడుతుందని పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరుతూ గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్‌రావు, ముస్తాలపల్లి సర్పంచ్ బొట్ల రవీందర్, పులిగిల్ల సర్పంచ్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

నాటక రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



నాటక రంగాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని పందిళ్ల రమేష్ బాబు అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండలం భీమారంలో పౌరాణిక రంగస్థల కళాకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి పందిర్ల శేఖర్ బాబు స్మారక నాటక ఉత్సవాలు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభమయ్యాయి. ఈ నెల 27,28,29,30 తేదీల్లో నాలుగు రోజుల నిర్వహణలో భాగంగా మొదటి రోజు సభాధ్యక్షులు వనం లక్ష్మీకాంతారావు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత, మాజీ కార్పొరేటర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథి గా హాజరై పందిళ్ళరమేష్ బాబు, ఆకుల సారంగపాణి, బుర సారంగపాణి,ఆకుల కుమార్ ,గడ్డం శివరాం ప్రసాద్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తదనంతరం పందిళ్ళ శేఖర్ బాబు స్మారక పురస్కారం రచయిత నటుడు దర్శకుడు తోట సత్యనారాయణకు పందిళ్ళ శేఖర్ బాబు సోదరులు పురస్కారం ప్రధానం చేశారు. తర్వాత మొదటి రోజు నాటిక హైదరాబాద్ వారి పల్లేటి కులశేఖర్ రచనలో టి బాబు దర్శకత్వం చేసిన అయ్యప్ప పద్యనాటకం ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు ఆకుల సదానందం,గూడూరు బాలాజీ, జిల్లా నాటక సమాజాల సమాఖ్య హనుమకొండ అధ్యక్షుడు డాక్టర్ ఓడపల్లి చక్రపాణి, వరంగల్ అధ్యక్షులు మాడిశెట్టి రమేష్, దేవరాజు రవీందర్ , జె.యస్.శర్మ,సీతా వెంకట్,అకినపెల్లి రవీందర్ , వనపర్తి ప్రసాద్, జూలూరి నాగరాజు కళాకారులు, కవులు, కళాభిమానులు, భీమారం ప్రేక్షక మహాశయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఖోఖో ఛాంపియన్ షిప్ మ్యాట్‌కు రూ.10 లక్షల చెక్కు పంపిణీ

నవతలంగాణ-నక్కలగుట్ట



గీసుకొండ హైస్కూల్‌లో జరుగనున్న 57వ రాష్ట్ర స్థాయి సీనియర్స్ ఖోఖో ఛాంపియన్ షిప్ నిర్వహణకై, కొత్త మ్యాట్ కొనడానికి 10 లక్షల రూపాయల చెక్కును తెలంగాణ ఆయిల్ సీడ్స్ చైర్మన్, తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులుజంగా రాఘవరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చేతుల మీదుగా వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ తోట శ్యాంప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మాను పాటి రమణ, సీనియర్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబుకు అందించారు. ఈ సందర్భంగా వచ్చే నెల 8వ తేది నుంచి 11వ తేది వరకు జరుగుతాయని, మ్యాట్ కొనడానికి 10 లక్షల రూపాయల చెక్కు అందించిన జంగా రాఘవ రెడ్డి కి తమ ఖో ఖో అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజల్లో చిగురిస్తున్న ఆశలు

నవతెలంగాణ-నయీంనగర్





అర్హులకు కొత్త రేషన్‌కార్డుల జారీ, కుటుంబ సభ్యుల పేర్లను కార్డుల్లో నమోదు చేస్తామని పౌరసరఫరాలశాఖ మంత్రి ఇటీవల అసెంబ్లీలో పేర్కొంటూ సంక్రాంతి తర్వాత రేషన్‌కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించడంతో జిల్లాలో అర్హులైన లబ్దిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కుటుంబ సభ్యుల పేర్లను కార్డుల్లో నమోదు చేయాలని 22 వేల మంది ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారు.

సంక్షేమ పథకాలకు దూరం...

పదేళ్ల క్రితం నుంచి జన్మించిన పిల్లలకు ఇప్పటికీ రేషన్‌కార్డుల్లో పేర్లు లేవు. దీంతో తల్లిదండ్రులు తహసీల్దార్, కలెక్టరేట్ల చుట్టూ తిరిగినా లాభం లేకుండా పోయింది. వారి పేరిట దేనికైనా దరఖాస్తు చేద్దామంటే రేషన్‌కార్డులో పేరు లేక సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారు. ప్రస్తుతం కుటుంబసభ్యుల పేర్లను కార్డుల్లో చేర్చిస్తామని మంత్రి పేర్కొనడంతో ఆశతో ఎదురుచూస్తున్నారు.

40 వేల కుటుంబాలకు అవకాశం ...

జిల్లాలో ప్రస్తుతం 2.283 లక్షల రేషన్‌ర్డులు ఉన్నాయి. అర్హత కలిగిన కుటుంబాలన్నింటికీ రేషన్‌కార్డులు జారీ చేస్తామని మంత్రి పేర్కొనడంతో వీటి సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గతంలో సేకరించిన ప్రజాపాలన దర ఖాస్తుల ప్రకారం జిల్లా కుటుంబాల సంఖ్య 2,28,138 వరకు ఉంది. ఈ లెక్కన మరో 40 వే ల కుటుంబాలకు రేషన్‌కార్డులు జారీచేసే అవకాశాలు ఉన్నాయి. విధివిధానాలు వెల్లడిస్తే ఈ సంఖ్యలో మరింత స్పష్టత వస్తుంది.

అక్రమాలకు తెర పడేనా? ...

జిల్లాలో రేషన్ బియ్యం దందా విచ్చలవిడిగా సాగుతోంది. లబ్దిదారుల వద్ద కిలోల చొప్పున సేకరించి క్వింటాళ్లుగా విక్రయిస్తున్నారు. కొందరు వినియోగదారులు డీలర్లకే విక్రయిస్తున్నారు. రేషన్ బియ్యం దందా జిల్లాలు, రాష్ట్రాలు దాటి నడుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తా మని శుభవార్త చెప్పింది. ఇలా చేస్తే ఇకపై లబ్ధి దారులు బియ్యాన్ని విక్రయించుకోకుండా సద్వినియోగం చేసుకుంటారు. ఈ విధానం ద్వారా అక్రమాలకు తెరపడే అవకాశం ఉంది.

ప్రభుత్వం సంక్రాంతి తర్వాత సన్న బియ్యం పంపిణీ చేస్తా మని పేర్కొంటున్నా.. ఉగాది తర్వాతే పంపిణీ చేసే అవకాశం ఉందని పౌరసరఫరాలశాఖ అధికారులు సూచనప్రాయంగా పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ ఆత్మకూరు



సర్పంచ్ల పెండింగ్ బిల్లును వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కమల రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి సర్పంచ్‌లతో కలిసి ఆయన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ వడ్డీలకు తెచ్చి అప్పు చేసి మరి గ్రామాల అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో సర్పంచ్ పెండింగ్ బిల్లులు విడుదలచేస్తామని హామీఇచ్చి విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అనే ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు మచ్చిక యాదగిరి, స్వాతి భగవాన్ రెడ్డి ,కోరే రమేష్, మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలి

నవతెలంగాణ-శాయంపేట

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందజేస్తున్న ఆర్ఎంపి, పిఎంపీలకు ప్రభుత్వం శిక్షణ అందించి తగిన గుర్తింపు ఇవ్వాలని ఆర్ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కర్రు సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్‌వికేకే ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఆ సంఘం మండల అధ్యక్షులు కానుగుల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సంపత్ పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, శక్తికి మించి వైద్యంచేయవద్దని సూచించారు. ఈకార్యక్రమంలోఅగస్త్యన్, మిరియాపురం శివుడు, సంపత్, పైడిపాల వెంకటేశ్వర్లు, కడివెండి రమేష్, కరిమెళ్ళ వెంకటేశ్వరరావు, అబ్బు జయపాల్ రెడ్డి, శ్రీను, హింగే భాస్కర్, రంగు శ్రీధర్, రమేష్, అక్రమ్, సమ్మయ్యలు పాల్గొన్నారు.

ఎస్‌ఐకి మాజీ వైస్‌చైర్మన్ సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రేణికుంట్ల సదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నిమ్మల రమేష్, కాంగ్రెస్ నాయకులు తక్కల్ల సాంబయ్య, చందనాల సునీల్, కొమ్ముల మల్లికార్జున్, కొమ్ముల పరమేశ్వర్ పాల్గొన్నారు.

'మహాలక్ష్మి' పీజీఎన్ కంపెనీ అవుట్‌లెట్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ నయీంనగర్ వాగ్దేవి విద్యాసంస్థల ఎదురుగా గల మెయిన్ రోడ్డులో నిర్వాహకులు నల్లవెల్లి మధుకర్ రెడ్డి మాధవి దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి ఎంటర్ప్రైజెస్ పిజిఎన్ కంపెనీ అవులేట్ షాపును ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపిజివిబి వరంగల్ బ్రాంచ్ రీజినల్ మేనేజర్ జిపిఎస్ చైతన్యకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ మహానగరంలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే నాణ్యమైన గృహోపకరణ పీజియన్ కంపెనీ వస్తువులు అందుబాటులో ఉన్నాయన్నారు. నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్, సూరంరాజు,రాజు నాయక్, ఏపీజీవీబీ ఉద్యోగులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులుపాల్గొన్నారు.

సమ్మె బాటలో గ్రామపంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-కమలాపూర్



గ్రామపంచాయతీ కార్మికులు కనీస వేతనాలు చెల్లించాలని సమ్మె బాటపట్టారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ మండల శాఖ జేఏసీ పిలుపు మేరకు రెండురోజుల టోకెన్ సమ్మె చేస్తున్నట్లు కార్మికులు తెలిపారు. మొదటగా మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు వారి డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. వారి డిమాండ్లలో ప్రధానంగా గ్రామపంచాయతీ బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకై ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు.తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించని యెడల రాబోయే రోజుల్లో సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని, రానున్న స్థానిక ఎన్నికలలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా కార్మిక నాయకులు హెచ్చరించారు. ఈ సమ్మె కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్ల భాస్కర్, కమలాపూర్ మండల అధ్యక్షులు ఇసంపల్లి ఐలయ్య, గ్రామపంచాయతీ కార్మికులు పురుషోత్తం, రమేష్ నరేష్, సురేష్, జి. రమేష్, గీత, రమ తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలి : సీపీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా పోలీస్ అధికారులతో శుక్రవారం కమిషనరేట్‌లో సీపీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీలు, అదనపు డీసీపీ, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు హాజరైన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్‌స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్థినేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు.

ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ పెండిరగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని, మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధకనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని,పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో డిసిపిలు రాజమహేంద్రనాయక్, రవీందర్, ఏఎస్‌పి మనాన్ భట్, అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పునరేకీకరణ తక్షణావసరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



దేశంలో కమ్యూనిస్టుల పునరేకీకరణ తక్షణావసరమని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)100వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ శతవసంతాల సందర్భంగాస్థానిక వెయ్యిస్థంబాల దేవాలయం నుండి హనుమకొండ చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ పెట్రోల్ పంపు వరకు కొనసాగిన ఈ ప్రదర్శనలో సిపిఐనాయకులు,కార్యకర్తలు ఎర్రజెండాలు చేతబూని సిపిఐ జిందాబాద్.. మార్క్సిజం, లెనినిజం వర్ధిల్లాలి అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర కలిగిన చరిత్ర సిపిఐ దేనని అన్నారు. అలాంటి సిపిఐ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలబడాల్సిన అవసరం ఉందని, అందుకు కమ్యూనిస్టులు పునరేకీకరణకావాలన్నారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం ఎర్రజెండా మాత్రమేనని, అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు.

అనేక త్యాగధనులతో నిండిన వారసత్వ పోరాటాన్ని పునికిపుచ్చుకొని ముందుకు నడుస్తామని చెప్పారు. ఓట్లు, సీట్లు ఎత్తుల చిత్తుల ప్రలోభాలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా పోరాడేది, పోరాడుతున్నది కేవలం సిపిఐ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, నాయకులు జక్కు రాజుగౌడ్, వేల్పులసారంగపాణి, నేదునూరి రాజమౌళి, కొట్టెపాక రవి, యేషబోయిన శ్రీనివాస్ , మాలోతు శంకర్, బత్తిని సదానందం, కామెర వెంకటరమణ, గడ్డం రాజనర్సు, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, గుంటిక తదితరులు పాల్గొన్నారు.

దేశముఖ చిత్రాన్ని మార్చివేసిన మహనీయుడు మన్మోహన్‌సింగ్

నవతెలంగాణ-శాయంపేట







దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్,మాజీ సర్పంచ్ దుబాసి కృష్ణమూర్తి, చింతల రవిపాల్, నాయకులు చిందం రవి, మార్కండేయ, రాజేందర్, వరదరాజు, వెంకటరమణ, వలిహైదర్, వైనాల కుమారస్వామి, చిరంజీవి, రఫీ, పరమేశ్వర్, కట్టయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణంతో దేశం ఒక గొప్పనాయకుడిని కోల్పోయిందన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారుఒక ఆర్థికవేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా,రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా,ప్రధానమంత్రిగా దేశానికిఎనలేని సేవలందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కిందన్నారు.

ఈ కార్యక్రమలో మాజీ ఎంఎల్‌సి పుల్లా పద్మావతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, రహీమున్నీసా బేగం, వీసం సురేందర్ రెడ్డి, మాజీ కార్పొ రేటర్ ఏ. నాగరాజు, వీరమల్ల రంజిత్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, కట్టా రఘుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో భారత దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని ఆత్మకూరు కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.

మన్మోహన్‌సింగ్ సేవలను దేశం ఎప్పుడు గుర్తుంచుకుంటుందని,దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్యం అడుగులు వేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, స్థానిక మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, కాంగ్రెస్ మండల నాయకులు రేవూరి జైపాల్ రెడ్డి అలువాల రవి, బయ్య తిరుపతి, బూర రాజేందర్, యండి ఖాజా వేర్ ఇస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండలం పంతిని గ్రామంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణానికి చింతిస్తూ నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మతి దేశానికి తీరని లోటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాయపురం నాయకులు సాంబయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, గ్రెస్ పార్టీ నాయకులు కాంటెస్టెడ్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలిషా, బండి మహేందర్ గౌడ్, చిర్ర శ్రీనివాస్ గౌడ్, మదూరి రాజు, గన్నోజు రుక్మాచారి, బరిగల స్వామి, ఇల్లెందుల సారయ్య, శ్రీపాద సతీష్, నాంపల్లి యాదగిరి, ఆవునూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలు అందించి భారతదేశ అభివద్ధికి మెట్లు వేసిన నాయకుడు దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్‌సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్,గోలి రాజేశ్వరరావు, గోడిశాల యాదగిరి గౌడ్, శీలం అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ బక్కి, రాజయ్య, డాక్టర్ బొల్లెపోగు రమేష్, పాక రమేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనగరపు వెంకటేష్, కడారి సురేందర్, గోడిశాల అర్జున్, ప్రదీప్, వినయ్, కొమ్మిడి శ్రావణ్ రెడ్డి, జెల్లీ సారయ్య, మాటూరు శ్రీను, ఎర్రోళ్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్ల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరకాల లలితా నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్‌కుమార్ సుమతి దంపతులు, డాక్టర్ ప్రవీణ్‌కుమార్ దీపా రేఖ దం పతులు అన్నారు. శుక్రవారం వారు కుటుంబ సభ్యులతో కలిసి గణపేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూల పల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించారు. డాక్టర్ దంపతులు మొ దట భవానీ మాతకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం గణప తి, నందీశ్వరునికి గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోమా తలకు పండ్లు అందజేశారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వ ర్యంలో ఆలయ అర్చకులు నాగరాజు వారిని ఘనంగా సన్మానించారు.

దివ్యాంగుల సమితి మండల అధ్యక్షుడిగా బానోతు శ్రీధర్ నాయక్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



దివ్యాంగుల మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బానోతు శ్రీధర్‌నాయక్ నాయక్‌ను ఎన్నుకున్నట్టు ములుగు జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ దివ్యాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షులు మున్నాభాయ్ ఆదేశానుసారం ప్రకారం శుక్రవారం మండల కేంద్రంలో దివ్యాంగుల మండల కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు.

దేశ ఆర్థిక స్థితిగతిని మార్చేసిన గొప్ప వ్యక్తి మన్మోహన్‌సింగ్

• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భారతదేశ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రాన్ని మార్చేసినా గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం భూపాల పల్లి అంబేద్కర్ సెంటర్‌లో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు దేవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్ పేరు ప్రఖ్యాతలు పొందారని అన్నారు. పీవీ నర్సింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మన్మోహన్ సింగ్ పూర్తిగా మార్చేశారని గుర్తు చేశారు. విలక్షణ పార్లమెంటేరియన్‌గా మన్మోహన్ సింగ్ సేవలు అందించారని తెలిపారు. వారి జీవితంలో ఎన్నో కీలక పదవులు అధిష్ఠించిన ఆయన సామాన్య జీవితం గడిపారని అన్నారు. మన్మోహన్ సింగ్ నిరాడంబరమైన కుటుంబం నుండి వచ్చి గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగారని అన్నారు. వివిధ ప్రభుత్వ పదవుల్లో పనిచేసిన ఆయన దేశ ఆర్థిక విధానంపై బలమైన ముద్ర వేశారని గుర్తుచేశారు. నేడు మన్‌మోహన్‌సింగ్ లేని లోటు దేశానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు త్యాగరాజు సాంబమూర్తి, అంబాల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ప్రధానికి కాంగ్రెస్ ఘన నివాళులు

నవతెలంగాణ-చిట్యాల

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి, భారత ఆర్థిక వ్యవస్థకు కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద, అం బేద్కర్ సెంటర్ వద్ద మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్ పేరు ప్రఖ్యాతలు పొందారని అన్నారు. పీవీ నర్సింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా దేశ ఆర్థిక ముఖ చిత్రాన్ని మన్మోహన్ సింగ్ పూర్తిగా మార్చేశారని గుర్తుచేశారు. మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా కార్యదర్శి రాయకొమురు, యూత్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోట్ల రవి ,పర్లపల్లి కుమార్,రామిరెడ్డి,ఆరెపల్లి మల్లయ్య, సరిగోముల సాది, తదితరులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు దేశా న్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్‌మోహన్‌సింగ్ అన్నారు.

టేకుమట్ల : మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతి భారతదేశానికి,భారత ఆర్థిక వ్యవస్థకు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్. యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాం త్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి వీరేశం, మండల ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్, పొన్నం సాంబయ్య, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, టౌన్ అధ్యక్షుడు పెరమండ్ల క్రాంతి, మండల నాయకులు వంగ నరేష్, రాజేందర్, రవి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్గూరి అనిల్, మాజీ మండల అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

'మన్మోహన్‌సింగ్'కు ఘన నివాళి

నవతెలంగాణ - ములుగు



భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం డిల్లీలో అనారోగ్య కారణంగా మృతిచెందగా శుక్రవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం సెంటర్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భేగా మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ పార్టీకి, దేశ ప్రధాన మంత్రిగా భారతదేశానికి చేసిన సేవలను కొలియాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు సుమన్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక పితామహున్ని దేశం కోల్పోయింది



గోవిందరావుపేట: భారతదేశం గొప్ప ఆర్థిక పితామహున్ని కోల్పో యిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అ న్నారు. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేటి నుండి వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భారత దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. కార్మికశాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి, జంపాల చంద్ర శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి గనపాక సుధాకర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మండల నాయకులు పాల్గొన్నారు.



సాంకేతిక వ్యవస్థపై అవగాహన ఉండాలి

• కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు

శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని, సాంకేతిక వ్యవస్థపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు, సిబ్బందికి కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి సూచించారు. మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్‌ను గురువారం డీఎస్పీ తనిఖీ చేసి కార్యాలయంలో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పరిశీలించారు. పాత నేరస్తులపై నిఘా పెట్టాలని డీఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుడు నేరుగా పోలీసుస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసేలా స్నేహ పూర్వక వాతావరణం కల్పించాలని సూచించారు. దొంగతనాల నివారణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డయల్ 100, పోలిస్ విధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జునరావు, కొయ్యూరు ఎస్సై నరేష్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.







ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం ఇచ్చేదాకా పోరాటం ఆగదు

• ఆశాల యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి

నవతెలంగాణ - ములుగు



ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో అహర్నిషలు పని చేస్తున్న ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేసేదాకా పోరాటం ఆగదని తెలంగాణ ఆశా యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆశాల రాష్ట్ర బస్సు జాత ములుగు జిల్లా కేంద్రంకు చేరుకుంది. డీఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నుండీ ప్రధాన రోడ్డు గుండ బోనాలు,బతుకమ్మలు, కోలాటం నృత్యాలతో ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ సెంటర్‌లో అర్ నీలాదేవి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర నాయకులు పూలమాల వేశిసి నివాళులర్పించారు. పి జయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఏఎస్‌సిల పేరుతో టార్గెట్లు బెట్టి పని చే యించడం, పనికి తగ్గ పారితోషికం అంటూ ఆశా కా ర్యకర్తలను వేధించడం, శ్రమ దోపిడీకి గురి చేయడం మానుకోవాలని హెచ్చరించారు. వైద్యాన్ని కార్పొరేట్ మయం చేస్తూ బడా పారిశ్రామిక వేత్తల సేవలో ప్రధాని మోడీ మునిగిపోతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశాల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ మాట్లాడుతూ ఆశ అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, వివోఏ తదితర స్కీమ్ వర్కర్ల పట్ల వివక్ష తగదన్నారు. రాష్ట్రంలో 17 షెడ్యూల్డ్ పరిశ్రమలు పనిచేస్తున్న 1, 20,000మంది అసంఘటిత కార్మికులకు కనీస వేతనం నిర్ణయించి అమలు చేసే విషయంలో పాలకులు విఫలమవుతున్నారనని విమర్శించారు. ఉపాధి, విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రభుత్వ బడ్జెట్ తగ్గిస్తూ పోతున్నాయని అన్నారు. సంఘీభావంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ మాట్లాడారు. బస్సు యాత్ర బృందం సభ్యులు గంగమని సునీత పద్మ, సాధన, బాలమని, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ దావూద్, రత్నం రాజేందర్, తుమ్మల వెంకటరెడ్డి, ఎండీ గఫూర్, గుండెబోయిన రవి గౌడ్, ఉపేంద్రచరి, ప్రవీణ్, రవి, మంజుల, శ్రావ్య, నాగమణి, రజిత, కవిత, సుమలత, ప్రభావతి, సుధా, పూర్ణ, మళ్లక్క తదితరులు పాల్గొన్నారు.

ఉత్త మాటలు కాదు ఉత్తర్వులు జారీ చేయాలి : పి జయలక్ష్మి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉత్త మాటలు కాదు ఉత్తర్వులు జారీ చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి అన్నారు. నిర్మల్ జిల్లాలో డిసెంబర్ 15న ప్రారంభించిన ఆశా వర్కర్ల బస్సు జాత యాత్ర శుక్రవారం భూపాలపల్లికి చేరుకుంది. జిల్లా సీఐటీయూ నాయకులు బస్సు జాత రాష్ట్ర నాయకత్వ యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుండి బోనాలు, కోలాటం ఆడుతూ ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని అంబేద్కర్‌కు పూలమాలవేసి నివాళులు అర్పించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బంధు సాయిలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జయలక్ష్మి మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు ప్రాణాలకు తెగించి కరోనా వంటి కష్ట కాలంలో పనిచేశారని గుర్తు చేశారు. వారికి ఫిక్స్‌డ్ వేతనం రూ.18000 అందించాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నాలు చేసినప్పుడు తమను గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేతలు నేడు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. గ్రూప్ పరీక్షల సమయంలో వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు స్పందించి ఉద్యోగ భద్రత ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పించి, మహారాష్ట్ర హర్యానా రాష్ట్రాలలో మాదిరిగా ఫిక్స్‌డ్ వేతనం తెలంగాణలో అమలు చేయాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆశా వర్కర్ల యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు కొండా లక్ష్మి సీఐటీయూ ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్, నాయకులు ఆకుదారి రమేష్, వంగాల లక్ష్మి జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



28 నుంచి 30 వరకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు : తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల డిసెంబర్ 28 నుంచి 30 వరకు నల్లగొండలో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞాన మహాసభలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జయశంకర్ భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడు నక్క తిరుపతి పిలుపునిచ్చారు. శుక్రవారం భూపాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించి తిరుపతి మాట్లాడారు. మహాసభల లో భాగంగా మొదటి రోజు భారీ ర్యాలీ, పలు విద్యారంగ సమస్యల పై చర్చ, పరిష్కార మార్గాల అన్వేషణ, రెండవ రోజు వైజ్ఞానిక ప్రదర్శనలు, విద్యారంగంలో నూతన ఒరవడుల పై చర్చ, మూడవ రోజు పలు తీర్మానాలపై చర్చ ఆమోదం, రాష్ట్ర కమిటీ ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నక్క తిరుపతి, కొత్త కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మార్త రాజేందర్, కోశాధికారి కారి తిరుపతయ్య, జిల్లా కార్యదర్శులు రామయ్య,రఫీపాషా, కే రమేష్, కే శ్రీధర్, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గాయాలపాలైన గీతాకార్మికుడు మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడి హాస్పిటల్ లో చికిత్స పొం దుతూ గీతాకార్మికుడు మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలో శుక్రవారం జరిగింది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రానికి చెందిన నాగపురి వెంకటస్వామి(55) గీతాకార్మికుడు వృత్తి రీత్యా గురువారం గ్రామ శివారులోని తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. ఛాతీలో, పక్కటెముకలలో, వివిధ భాగాలలో బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం హన్మకొండలోని ప్రయివేటు హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు

కాగా వెంకటస్వామి కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన మృతి తో బాధిత కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు. ఆయనవెంట గౌడ సంఘం నాయకులు బత్తిని సుదర్శన్ గౌడ్, బత్తిని రమేష్ గౌడ్, వేముల రమేష్ గౌడ్, బత్తిని తిరుపతి గౌడ్, వేముల కిరణ్‌గౌడ్, వడ్లకొండ రవీందర్‌గౌడ్, మాదారపు రవిగౌడ్, బత్తిని స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, వేముల నందం గౌడ్ తదితరులున్నారు.

భూవివాదంలో వ్యక్తి దారుణ హత్య

మరొకరికి తీవ్ర గాయాలు.. వరుస ఘటనలతో కలకలం

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



సాగు చేసుకుంటున్న భూమిపై రెండు కుటుంబాల మధ్య ఉన్న వివాదం ఒ కరి ప్రాణాలు బలిగొన్నది. పొలం దగ్గర జరిగిన తగాదాలో ఒకరు తీవ్ర గాయాల పాలయ్యారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. భూవివాదంలో శుక్రవారం దొంగిరి బుచ్చయ్య రైతును ఇదే గ్రామానికి చెందిన సోదారి పవన్ కర్రతో తలపై బాదడంతో అక్కడికక్కడే మరణించారు. పొలం దగ్గర జరిగిన తగాదాలో మృతి చెందిన బుచ్చయ్య సోదరి పద్మను పారతో కొట్టడంతో తీవ్ర గాయాలపాలైనట్టు బంధువులు తెలిపారు. సంఘటన జరిగిన పొలాన్ని కాటారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం నాగార్జునరావు సందర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన దొంగిరి బుచ్చయ్య శుక్రవారం వివాదంగా ఉన్న సోదారి లింగయ్య భూమి దగ్గరికి వెళ్లారు. లింగయ్య భార్య పద్మ, బుచ్చయ్య గొడవపడ్డారు. బుచ్చయ్య పారతో కొట్టడంతో తీవ్ర గాయాల పాలయింది. ఈ విషయాన్ని సోదారి లింగయ్య తన కుమారుడు సుదారి పవన్‌కు చెప్పారు. తల్లి గాయపడిన విషయాన్ని తెలుసుకున్న పవన్ ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో కాటారంలోని పశువుల ఆసుపత్రి ముందు దొంగిరి బుచ్చయ్య కనబడ్డాడు. పవన్ వెంటనే అక్కడే ఉన్న కర్ర తీసుకుని బుచ్చయ్య తలపై కొట్టగా కింద పడి అక్కడికక్కడే మరణించాడు. లింగయ్య, బుచ్చయ్యలు భూమి సాగు చేసుకుంటుండగా కొన్నేళ్లుగా వివాదం ఉందని, ఎవరికి భూమిపై తగిన రికార్డులు లేవని గతంలో ఘర్షణ పడగా ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. కొన్ని రోజుల క్రితం కాటారం మండలంలోని దేవరంపల్లి గ్రామానికి చెందిన మారుపాక సారయ్యను సొంత తమ్ముడి కుటుంబీకులే హత్య చేసిన దారుణ సంఘటన మరువకముందే ఇలా మరో హత్య జరగడంపై మండలంలో కలకలం రేపుతోంది.

పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



కాటారం మండలం లోని దామరకుంట గ్రామానికి చెందిన తోడే శ్వేత వంశీకృష్ణ దంపతుల కుమారుడు శ్రితిక్ వేదన్ష్ రెడ్డి 2వ పుట్టినరోజు సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అమృత వర్షిని అనాథాశ్రమంలో వృద్ధులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్వేతారెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా పేదలకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదన్నారు. కుమారుడు పుట్టినరోజున వృద్ధులకు, వికలాంగులకు అన్నదానం చేయడం తమకు సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమృత వర్షిని నిర్వాహకులు శ్యామ్, బండం తిరుపతిరెడ్డి, గోనె అజయ్ రెడ్డి, బాసాని శ్రీప్రియ, సూరం వర్షిత పాల్గొన్నారు.



మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాల వేసి సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మె 18వ రోజుకు చేరుకుంది. శుక్రవారం వినూత్నంగా భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యక్షులు చల్లా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న కాలంలోనే విద్యా హక్కు చట్టం, కస్తూర్బాగాంధీ విద్యాలయాలు తీసుకువచ్చినట్టు చెప్పారు. అదే స్ఫూర్తితో తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. త్వరలో రానున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా ప్రభుత్వం స్పందించాలన్నారు. లేదంటే సోమవారం నుండి సమ్మెను ఉధృ తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, రాష్ట్ర అసోసియేట్ సభ్యులు రాజు, ములుగు మండల అధ్యక్షులు ముకుందారెడ్డి, కార్యదర్శి శివప్రసాద్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కార్యదర్శి శ్రీహరి, నల్లబెల్లి మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, యూ టీఎఫ్ సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవారెడ్డి, ములుగు మండల అధ్యక్షులు వెంకటస్వామి, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ న్యాయవాది డాక్టర్ వెంకట రాజయ్యలు పాల్గొని సంఘీభావం తెలిపారు. సంఘ అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు చిరంజీవి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఐలయ్య' కుటుంబానికి అండగా ఉంటాం

• మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలం పాల్‌సాబ్‌పల్లి గ్రామానికి చెందిన పోలు ఐలయ్య ముదిరాజ్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెపా రాష్ట్ర అధ్య క్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మెపా అధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని అం దించి మెపా ములుగు జిల్లా కమిటీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజుముదిరాజ్, రాష్ట్ర కార్య దర్శి దండు చిరంజీవిముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి సింగరాపు రామకృష్ణ ముది రాజ్, జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్‌ముదిరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు బండి రాజు, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు సాధు రఘు, వరంగల్ జిల్లా అధ్యక్షు లు తాళ్ళ రవిందర్, భూమ నరేష్ , రమేష్, సలేందర్, తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం

• సీపీఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

సమ సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ రావి నారాయణరెడ్డి భవన్‌లో సీపీఐ శతజయంతి సందర్భంగా అరుణ పతాకాన్ని ఎగురవేశారు. రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 100 సంవత్సరాల సీపీఐ చరిత్రలో ఎన్నో పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సిపిఐకే దక్కిందన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కారల్‌మార్క్స్ కాలనీ గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసవాసులందరికీ ప్రభుత్వం ద్వారా పట్టాలు ఇవ్వడం జరుగుతుందని, గుడిసెల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్, సీపీఐ వార్డు కౌన్సిలర్ నూకల భూలక్ష్మి, సిపిఐ జిల్లా సమితి నాయకులు కొరిమి సుగుణ, నూకల చంద్ర మొగిలి, నేరెళ్ల జోసెఫ్ వేముల శ్రీకాంత్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, లోకిని రమేష్, గోనెల తిరుపతి,పీక రవి,యాకూబ్ పాషా,గోలి లావణ్య స్వరూప, సంధ్య,స్వప్న, రజిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

• సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్‌భాషా

నవతెలంగాణ - ములుగు



సమస్యల పరిష్కారానికి సమరశీల పోపరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజాద్ పాషా అన్నారు. శుక్రవారం ములుగు మండలంలో పార్టీ శతజయంతి సందర్భంగా రాయినిగూడెం, లాలాయగూడెం కాసిందేవ్‌పేట, పత్తిపల్లి, పొట్లాపూర్ అబ్బాపూర్, మల్లంపల్లి, ఇంచర్ల తదితర గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి పాషా మాట్లాడారు. సీపీఐ 1925లో ఏర్పాటైన నాటినుంచి నేటి వరకు అనేక ప్రజా పోరాటాలను నిర్వ హించిందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందన్నారు. ఉపాధి హామీ, అటవీ చట్టం, సమాచార హక్కు చట్టం భవననిర్మాణ కార్మిక చట్టం తదితర చట్టాల అమలులో కీలకంగా వ్యవహరించినట్టు చెప్పారు. రాజ్యాంగం పరిరక్షణకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు మంకిడి కృష్ణ, ఆగబోయిన సాంబయ్య, గొంది సాంబయ్య, తిరుపతి, గుడి మీద సదయ్య మట్టేవాడ రాజయ్య, మంత్రి స్వామి, మహేందర్, డి రాజు, ముత్తయ్య, లక్ష్మయ్య, లక్ష్మి సమ్మక్క, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలి

- జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ రవీంద్రశర్మ



నవతెలంగాణ-జనగామ

ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని, రాజ్యాంగ బద్ధంగా లభించే హక్కులను తెలియజేయాలని జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు సముదాయంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో కొత్త పారాలీగల్ వాలంటరీలకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ పారా లీగల్ వాలంటరీ లు జనగాం జిల్లాలోని ప్రతి మారుమూల గ్రామానికి వెళ్లి చట్టాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలలో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకొని చట్టపరంగా ఏదైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్, విక్రమ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని పారాలీగల్ వాలంటరీ లు తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు.భారత రాజ్యాంగంకల్పించిన ప్రతి హక్కును ఎలా ఉపయోగించుకోవాలో ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని, పారా లీగల్ వాలంటరీలకు తెలియజేశారు. సీనియర్ న్యాయవాది కర్ర ఎల్లారెడ్డి భారత రాజ్యాంగం గురించి వివరించారు. అలాగే చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంద్ర క్రిమినల్ చట్టాల గురించి పారా లీగల్ వాలంటరీలకు వివరించారు.

సెంట్రల్ లైటింగ్ మరమ్మతులు చేయాలని వినతి



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని నేషనల్ హైవేపై సెంట్రల్ లైటింగ్ పని చేయడం లేదని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సెంట్రల్ లైటింగ్ లేకపోవడం వల్ల రాత్రి సమయంలో వచ్చే వాహనాల ద్వారా కాలినడకన పోయే వారికి ప్రమాదాలు జరుగుతున్నయని తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి అందజేయగా సంబందిత అధికారులతో ఆమె మాట్లాడారు . ఈ కార్యక్రమంలో పాలకుర్తి సోషల్ మీడియా లోడంగి అశోక్‌యాదవ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ ,తోటకూరి సంతోష్, కారుపోతుల విజయ్,ఆకుల సంతోష్ పాల్గొన్నారు.

నెలలోపు ఆసరా పింఛన్ పెంచాలి : ఎర్రబెల్లి

నవతెలంగాణ-దేవరుప్పుల

అధికారంలోకి రాకముందు ఆసరా పింఛను నాలుగు వేయిలు, వికలాంగులకు రూ.6వేయిలు చేస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా నెలలోపు పింఛన్లు ఇవ్వకపోతే లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీతారాంపురంలో శుక్రవారం ఆసరా పింఛన్ దారులతో కలిసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి, దేవరుప్పుల బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బస్వ మల్లేష్ ,చింత రవి ,ఎల సోమ సుందర్,తాటిపెల్లి మహేష్,బస్వ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం సేకరణ ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2024-25 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సన్న బియ్యం సేకరణ శుక్రవారం స్థానిక గిడ్డంగుల శాఖ జిల్లా కార్యాలయంలో ప్రారంభించారు. మొదటి రోజు అరుణోదయ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు సంబంధించిన 25% సన్నబియ్యాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనగామ రూరల్ జిల్లా అధ్యక్షులు బెలిదే వెంకన్న, గాదె శ్రీను, మార్యాల లక్ష్మణ్, హరికిషన్, శివన్న, శ్రీ మిత్ర రాజు, వేణు, పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ ఇట్టబోయిన శ్రీనివాస్, బాలకృష్ణ, నాగరాజు, గిడ్డంగుల శాఖ జిల్లామేనేజర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని చిత్రపటానికి కొమ్మూరి నివాళి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి శుక్రవారం డిసిసి కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్గా, శాఖ మంత్రిగా, ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఆపద కాలంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఆయన చేసిన సంస్కరణలు సత్ఫలితాలను ఇచ్చి దేశ భవిష్యత్తుని తీర్చిదిద్దాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదపాక రామచంద్రం, పిఎసిఎస్ డైరెక్టర్ రవంగాల మల్లారెడ్డి, మహిళా శాఖ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా మాహాసభలకు తరలినశ్రేణులు



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఈనెల 27, 28 తేదీల్లో స్టేషన్ ఘనపూర్‌లో నిర్వహిస్తున్న జనగామ జిల్లా సీపీఐ(ఎం) 3వ జిల్లా మహాసభలను విజయ వంతం చేయాలని సీపీఐ(ఎం) నా యకులు మాసంపెల్లి నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం జరగుతున్న బహిరంగ సభకు పాలకుర్తి నుండి పార్టీ శ్రేణులు, సానుభూతి పరులు పెద్దసంఖ్యలో కదిలి వెళ్లారు. ఈ బహిరంగ సభలు విజయవంతం చేయాలని రెండు నెలలుగా ప్రచారం చేసిన విషయం విధితమే.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం లోని నేలపోగుల గ్రామానికి చెందిన కట్ల అబ్బమ్మ అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, నేలపో గుల మాజీ ఎంపీటీసీ దళితరత్న డాక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య 100 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గైని ప్రవీణ్ , ఆవుల ఎల్లమ్మ, గొలన్ కొండ నాగరాజు, బాకీ అశోక్ , మైల రాజు, గుగ్గిళ్ళ కొమరయ్య, ఆకుల సత్తయ్య, గుగ్గిళ్ళ మల్లయ్య, కట్ల సోమయ్య, కమ్మరి సత్తయ్య, ఆవుల హరీష్, జనగాం నరసింహ, గైని శ్రవన్, కట్ల భాస్కర్, కట్ల అబ్బ సాయిలు, లక్ష్మిలు పాల్గొన్నారు.

ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని నాగారం గ్రామంలో జిల్లా పశుగణాభివద్ధి సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ సాంకేతిక సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో గోపాలమిత్ర జనగామ ప్రాంత సూపర్వైజర్ ఏ .జయపాల్ రెడ్డి, అనిల్, గోపాలమిత్రులు వై.హరిబాబు, ఎం.హరి తదితరులు పాల్గొన్నారు.

జీడికల్ దేవాలయంలో జడ్జి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం జీడికల్ లో శుక్రవారం జనగామ జిల్లా కోర్టు జడ్జ్ రవీందర్ శర్మ వారి సహోదరుడు అవధూత శర్మ ఆలయాన్ని సందర్శించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో చిందం వంశీ ,ఆలయ చైర్మన్ యేలె.నర్సింహులు (మూర్తి), జూనియర్ అసిస్టెంట్ కొండబోయిన భరత్ అర్చకులు , సిబ్బంది పాల్గొనటం జరిగింది.

టీఆర్ఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా భాస్కర్

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక గారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో బచ్చన్నపేట మండలం అధ్యక్షునిగా ఆరేళ్ల భాస్కర్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ రాష్ట్ర మన రజకుల హక్కుల పోరాటానికి ఈనెల 29 అనగా ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో తలపెట్టిన మహాసభకు బచ్చన్నపేట మండలం తరపున అందరు రజకులు ఏకతాటిపై తరలిరావాలని కోరారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్



నవతెలంగాణ-జనగామ

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి విద్యాశాఖలో విలీనం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 18వ రోజుకు చేరింది. ఈ దీక్షలకు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారధన్ మహారాజ్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో బడుగు బలహీన వర్గాల అనాధ పిల్లలకు విద్యను అందించి సేవలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనయవని అన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిల బెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు శ్రీనివాస్, రమేష్ అబ్బ సాయిలు, ప్రశాంతి జ్యోతి సంధ్య రజిత నవీన మల్లేష్ సోనీ కవిత శ్రీలత పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎర్రజెండా పార్టీ సీపీఐ(ఎం)





- బీఆర్ అంబేద్కర్ అవమానించిన అమిత్ షా ఖబడ్దార్..!
- దోపిడీ దారులకు అండగా బీజేపీ ప్రభుత్వం
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అమరుల త్యాగాల పునాదులపై... వన్నెతేరిన జెండా... సీపీఐ(ఎం) ఎర్రజెండాఅని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్ అన్నారు. స్టేషన్‌ఘనపూర్ వేదికగా మండల కార్యదర్శి మునిగెల రమేష్ అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) జనగామ జిల్లా 3వ మహాసభలు జరిగాయి. ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, వక్తలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్ మాట్లాడుతూ ఎరుపంటే భూస్వాములకు, దోపిడీదారులకు,పెట్టుబడిదారులకు భయమని అన్నారు. ప్రపంచమంతా ఎదురు చూస్తోంది... ఎర్రపొద్దు రావాలని, ప్రజల కష్టం పోవాలని..ఎరుపంటే ఎందరికో భయమని, పసిపిల్లలు వారికంటే నయమని.. కవి శ్రీశ్రీని గుర్తుచేశారు. ఎర్రరంగు ఎవరో అద్దిన రంగు కాదని.. శ్రామికుడు చిందించిన చిహ్నానికి గుర్తుఎరుపురంగని, పేదలకు అండగా నిలిచేది ఎర్రజెండా మాత్రమే అన్నారు. ఎర్రజెండా, కమ్యునిస్టు భవిష్యత్తు కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎర్రజెండా లేకుండా దేశ భవిష్యత్తు ఏం అవుతుందోనని ప్రజలు ఆలోచించాలన్నారు. 80ఏళ్ల స్వతంత్ర దేశంలో, 75యేండ్ల రాజ్యాంగం.. నేటికీ ప్రజలకు ఇంతటి బాధలు ఎందుకని పాలకవర్గాలను ప్రశ్నించారు.

ప్రజల సమస్యల పరిష్కారం అవుతున్నాయంటే సీపీఐ(ఎం) ఎర్రజెండా తప్ప మరొకటి లేదన్నారు. బీజేపీనీ బంగ్లాదేశ్, శ్రీలంకలో ప్రజలు తరిమికొడితే భయపడుతున్నారని, దేశంలో మోడీ కూడా భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. నిరుద్యోగం, ప్రజల కనీస అవసరాల ధరలు పెరిగిపోతున్నాయన్నారు. పేద ప్రజలపై పన్నులుపెంచి, పసిపిల్లలు తినేపేలాలపై పన్ను మోడీప్రభుత్వం పెంచిందన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజల వలసలు తగ్గించి, పనులు కల్పించాలని సీపీఐ(ఎం) పార్టీ పోరాటంతో ఉపాధి హామీ చట్టం తెచ్చుకుంటే బడ్జెట్ కేటాయింపుకు నిధులు లేవందని, బీజేపీ ప్రభుత్వం అంబానీ, అదానీ కంపెనీలకు 6లక్షల 49వేల కోట్ల రాయితీ ఎలా ఇచ్చావని ప్రశ్నించారు. దేశాన్ని దోచుకునే గద్దలు, దోపిడీ దొంగలకు లక్షల కోట్ల రూపాయలు ఎలా ఇస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీ, అదానీ తోడు దొంగలుగా దేశాన్ని దోచుకుతింటున్నారని దుయ్యబట్టారు. సోలార్ పవర్ సంస్థలల్లో అదానీ 25వందల కోట్ల అవినీతి ఆరోపణ ఎదుర్కొంటున్న మోడీ దోస్త్ అదానీపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. దోపిడీ, అవినీతి పరులకు అండగా నిలిచి దాదాపు 830మంది అవినీతి, దోపిడీ పరులను బీజేపీ పార్టీలో చేర్చుకుని, దేశాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. మతకలహాలు పుట్టించి, ఉన్నత చదువులు చదివిన యువతకు ఉద్యోగావకాశాలు ఇవ్వకపోగా బొబ్బుడాలు చేసుకోమని బీజేపీ నాయకులు చెబుతున్నారని అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోనే, ప్రజాస్వామిక హక్కు హరించే ప్రయత్నం చేస్తున్నారని, జమిలీ ఎన్నికల బిల్లు పార్లమెంటు లో పెట్టారని, ఒకే ఎన్నికలు, ఒకే దేశం అంటున్న మోడీ, అమిత్ షాలకు ఒకే కులం ఉండాలని చెప్పే దమ్ముందాని సవాల్ చేశారు. జమిలీ ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమేనని, జమిలీ ఎన్నికలకు వ్యతిరేకంగా ఎర్రజెండాపోరాటం చేస్తామని చెప్పారు. కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా ప్రజాసంపదను అప్పజెప్పి బీజేపీ దేశసంపద లూటీ చేస్తూన్నాయని, అనేక దేశాల్లో ఎర్రజెండా పోరాటంతో బీజేపీకి పట్టిన గతే ఈదేశంలో పడుతుందన్నారు. ఈదేశంలో రాజ్యాంగం లేకుండా ప్రజాస్వామ్యం లేదని, భారత రాజ్యాంగ రూపశిల్పి డా. బీఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో అవినీతిపై చర్చ జరు గుతుంటే రాజ్యాంగ నిర్మాతఅవహేళన చేసిన అమిత్ షా.. నీ బ్రతుకెంత..? రాజ్యాంగం సమాజమంతటికి సమాన హక్కుల్ని ఇచ్చిందని, రాజ్యాంగాన్ని ముట్టుకున్నా, మను ధర్మ వ్యవస్థను తెచ్చే కుట్రలుపన్నిన, అంబేద్కర్ ను అవమాన పరిచిన ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని, అంబేద్కర్ ను అవమానిస్తే ఖబడ్దార్.. అమిషాఅని హెచ్చరించారు. నేరారోపకుడు అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని రాష్ట్ర, దేశ వ్యాప్తంగా పోరాటాలు చేయబోతున్నామని అన్నారు. అవినీతిని నేర్పింది.. ఈ దొంగ పార్టీలేనని..అవినీతి లేని, స్వచ్ఛమైన రాజకీయాలు కావాలని, అలాంటి పార్టీల తుప్పు వదిలేలా, అవసరమైతే దేనితోనైనా కొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని, తప్పితే రాజకీయాల్లో మార్పు రాదన్నారు. దుర్మార్గ దోపిడీ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుదామని, ఓట్లు, ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు లేకపోయినా..సీపీఐ(ఎం)పార్టీగా ప్రాణం పోయేంత వరకూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) మద్దతించిందని, కానీ ప్రజలపట్ల నిరంకుశంగా పాలన చేస్తూ, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని, రైతాంగం, పాడి రైతులతో పాటుగా అనేక శ్రామిక వర్గాలు వారి సమస్యల పరిష్కారానికి, పార్టీగా పోరాడుతున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాయి నొక్కులు మాని రైతాంగంకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దుర్మార్గపు మోడీపాలనలో కోటి 40లక్షల రైతులు వ్యవసాయాన్ని వదిలారని, 47వేల మంది ఆత్మహత్యలు చేస్తుకున్నారని, రైతాంగ పోరాటంలో 1700 మంది రైతులు చనిపోయారని, మరికొందరు రైతులు జైళ్ల పాలయ్యారన్నారు. దేశంలో దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలకు రక్షణ కరువయ్యిందని, దేశ పాలకులు సిగ్గుపడాలన్నారు. దేశ స్వాతంత్ర్యంలో ఏపాత్రలేని ఆర్ఎస్ఎస్, బీజెపీదేశభక్తి సర్టిఫికెట్లు ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ దేశభక్తులను జైల్లో పెడుతుందని, కేజ్రీవాల్, హేమంత్ సోరేన్ జైల్లో పెట్టినపుడు రూ. 25 వందల కోట్ల అవినీతిలో ఉన్న అదానీని మోడీ వెంట ఎందుకు తిప్పుక్కుంటున్నావని, అదానీ పేరిట ఉన్న ఆస్తులన్నీ ప్రధానివని, దేశ సంపదను అదానీ పేరుతో ప్రధాని దొచ్చుకుంటున్నాడని, ఈ దొంగ బంధాన్ని చేధించాలన్నారు. ప్రజా సమస్యల్ని పరిష్కరించిన చరిత్ర ఎర్రజెండా సీపీఐ(ఎం) కు ఉందన్నారు. పేదలకు మేలు చేయకుండా, గెలిచిన ఎమ్మెల్యేలకు స్థలాలు వద్దని పోరాడిన ఘనత సీపీఐ(ఎం) పార్టీదన్నారు.

రాష్ట్రంలో ఎర్రజెండా పార్టీ సీపీఐ (ఎం) గ్రామ, గ్రామాన భవిష్యత్తు కార్యాచరణతో ప్రతీ ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, ప్రజల కష్టాల్లో ఎర్రజెండా తోడు నిలుస్తుందని పిలుపునిచ్చారు. సిద్ధిపేటజిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన ప్రాంతం, కమ్యునిస్టు ఉద్యమాలకు పురిటిగడ్డ జనగామ జిల్లా అన్నారు. అనేక భూ పోరాటాలు, పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు, ప్రజా సంఘాల పక్షాన నిలబడి అనేక పోరాటాలు నిర్వహించామని వివరించారు.

ఉత్సాహభరితంగా సీపీఐ(ఎం) మహాసభలు ప్రారంభం

- ఎర్రసముద్ర ప్రవాహంలా.. స్టేషన్ ఘనపూర్
- ఎర్ర జెండాల రెపరెపలతో ఎరుపెక్కిన పోరాటాల గడ్డ
- ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు
- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు నాగయ్య





నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సీపీఐ(ఎం) జనగామ జిల్లా 3వ మహాసభలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో శుక్రవారం స్టేషన్ ఘనపూర్ మా గార్డెన్ హాలులో ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే మహాసభల సందర్భంగా పట్టణంలో భారీ ఎత్తున ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు. ఎర్రజెండా రెపరెపలతో పోరాటాల గడ్డ 'స్టేషన్ ఘనపూర్' ఎరుపెక్కింది. వేలాదిమంది సీపీఐ(ఎం) శ్రేణులు ఎర్రజెండాలు చేత బోని ఎర్రచొక్కాలు ధరించి, మహిళలు కోలాటాలు, పార్టీ యువకులు కేరింతలతో ర్యాలీలో కదం తొక్కారు. డప్పుల చప్పుళ్ళు, ఆటపాటలతో ప్రజానాట్య మండలి కళాకారులు అలరింపజేశారు. స్థానిక బస్టాండ్ నుంచి బహిరంగ సభా వేదిక వరకు భారీగా సాగిన ప్రదర్శనకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఎండీ. అబ్బాస్, పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, ఇతర నాయకులు ముందు నడిచారు.

పార్టీ జెండాను ఎగురవేసిన యాదగిరి

వాటి జిల్లా మహాసభల సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు సాంబరాజు యాదగిరి జెండాను ఎగురవేశారు. మహాసభలకు హాజరైన ప్రతినిధులు, పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో పాల్గొన్నారు. ప్రజా పోరాటాలు ప్రాణాలర్పించిన అమరవీరుల స్తూపం వద్ద పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అబ్బాస్, నాయకులు ఆముదాల మల్లారెడ్డి, మోకు కనకా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు, ప్రతినిధులతో పాటుగా అమరవీరులకు నివాళులు అర్పించారు. పీఎన్ ఎం కళాకారులు అమరుల స్మరిస్తూ గీతాలాపన చేశారు. వేదికపై ఇటీవల మర ణించిన అమరవీరులు కామ్రేడ్ సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, దర్యా నా యక్, బొట్ల శ్రీనివాస్‌లు అమరులైన ఇతర నాయకులకు నివాళులర్పించారు.

ప్రజాసమస్యల పరిష్కారంకై సమరశీల పోరాటాలు : వక్తలు

స్టేషన్ ఘనపూర్ లో జరుగుతున్న జనగామ జిల్లా సీపీఐ(ఎం) పార్టీ 3వ మహసభల స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్లు కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ పేర్కొన్నారు.

ప్రతినిధుల సభ.. కార్యదర్శి నివేదికపై చర్చలు

ప్రారంభ సభ అనంతరం.. ప్రతినిధుల సభ ప్రారంభమైంది. అధ్యక్ష వర్గంగా జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, మునిగెల రమేష్, బూడిద గోపీ వ్యవహరించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులు, పరిశీలకులు మహాసభల్లో పాల్గొన్నారు. తొలుత సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి కార్యదర్శి గత మహాసభ నుంచి మూడేండ్ల కాలంలో నిర్వహించిన పోరాటాలు, ఉద్యమ కార్యక్రమాలు, నిర్మాణానికి సంబంధించిన నివేదిక ప్రవేశపెట్టడం జరిగింది. ఈ నివేదికపై ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. ప్రతినిధుల సభ నిర్వహణ సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ. అబ్బాస్ పర్యవేక్షణలో సాగుతున్నాయి. శనివారం తీర్మానాలు ప్రవేశ పెట్టనున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజల సమస్యలు, భూనిర్వాసితులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు, వత్తి దారులు, దళితులు, మైనార్టీలు, గిరిజనులు, సంబధించిన పలు సమస్యలతో పాటుగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పలు తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చించి ఆమోదం తెలుపనున్నారు. నూతన జిల్లా కకమిటీ ఎన్నితో మహాసభలు ముగుస్తాయి.

జిల్లాలో ప్రతిపక్ష పాత్ర పోషించేది సీపీఐ(ఎం) పార్టీయే : మోకు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

భూ పోరాటాలు, వేలాదిమంది గూడు లేని ప్రజలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లాలో పెద్ద ఎత్తున, అనేక ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొని పోరాటం నిర్వహిస్తోనే, జిల్లాలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నది ఎర్రజెండా సీపీఐ(ఎం) మాత్రమేనని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సీపీఐ (ఎం) జిల్లా 3వ మహాసభల్లో మాట్లాడుతూ జిల్లాలో గడిచిన మూడేళ్లకాలంలో నిర్వహించిన పోరాటాలను కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడానికి మహాసభలు నిర్వహించుకుంటున్నామన్నారు. సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి జనగామ జిల్లాలో మెండుగా ఉన్నదని ఆనాడు పోరాటం చేసిన అమరవీరుల స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జగిత్యాల జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, కోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, కోడేపాక యాకయ్య, జోగు ప్రకాష్, భూక్యా చందునాయక్, సుంచు విజయేందర్, బెల్లంకొండ వెంకటేష్, కొత్తనూరి ఉపేందర్, బోడ నరేందర్, చిట్యాల సోమన్న, ఎండి షబానా, పొదల నాగరాజు, ఎండి అజారుద్దీన్, ఎస్ఎఫ్ఐ ఓయూ విద్యార్థినేత ఎం రవి, మండల కార్యదర్శిలు సాదం రమేష్, గుండెబోయిన రాజు, గంగాపురం మహేందర్, మాచర్ల సారయ్య, బొడ్డు కర్ణాకర్, ప్రజ్ఞాపూర్ నర్సింహులు, పాండ్యాల అంజయ్య, ఇంటి వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు భీమగోని చంద్రయ్య, కడుదుల నర్సిరెడ్డి, ఎండి దస్తగిరి, కళ్యాణం లింగం, బొట్ల సుగుణ, బాల్య వెంకట మల్లయ్య, పర్వతం నర్సింహులు, కాట సుధాకర్, గురజాల లక్ష్మీనరసింహారెడ్డి, చిల్లుమల్ల భాస్కర్, జిల్లా కార్యకర్తలు తోటి దేవదానండ్ల గణేష్, చందు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం, రజక వత్తి దారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఏదునూరి మదర్, వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, మరిగడి మాజీ సర్పంచ్ రామవత్ మీట్యా నాయక్, వేలాదిమంది పార్టీ కార్యకర్తలు, శ్రేణులు, అధిక సంఖ్యలో ప్రజలు బహిరంగ సభలో పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మృతి దేశానికి తీరనిలోటు



నవతెలంగాణ-బచ్చన్నపేట

భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించడం కాంగ్రెస్ పార్టీకి, దేశానికి తీరని లోటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీస్, చౌరస్తా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి మన్మోహన్ సింగ్ అమరహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లపాటు దేశ ప్రధానిగా గొప్ప సేవలందించారని ప్రశంసించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ఆముదల మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మహాత్మ చారి, బాలకిషన్, ఎండి మసూద్, దాచేపల్లి నర్సింగరావు, జ్యోతి భాస్కర్, గుర్రపు బాలరాజు, అంబాల ఆగయ్యగౌడ్, సందెల రాములు, వేముల వెంకట్, పిన్నింటి బాపురెడ్డి, రామకృష్ణ, దాచేపల్లి రాజయ్య, దేవరకొండ రమేష్, బుచ్చిరాజు, అవధూత శ్రీనివాస్, అల్వాల రమేష్ , గంధమల కిష్టయ్య, గంగరబోయిన మహేందర్, చింతల కర్ణాకర్, అఖిల్ మాల ,అభి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రసముద్ర ప్రవాహంలా 'స్టేషన్‌ఘనపూర్'

కదం తొక్కిన "ఎర్ర సేన"
డప్పుల దరువు, కోలాటాలు
అమరవీరుల చిత్రపటాలతో
భారీ ఎర్రజెండా ప్రదర్శన



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

జనగామ జిల్లా సీపీఐ(ఎం) పార్టీ 3వ మహాసభలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేలాదిమంది సీపీఐ(ఎం) పార్టీ శ్రేణులు తరలివచ్చారు. మహాసభల ప్రారంభం సందర్భంగా స్థానిక బస్టాండ్ నుంచి బహిరంగ సభ వేదిక వరకు భారీఎత్తున ప్రజా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు, అభిమానులు, మహిళలు, ఎర్రజెండాలు చేతబూని ప్రదర్శనగా సాగారు. ఎర్ర సేన కదం తొక్కింది. స్టేషన్ ఘనపూర్ పట్టణమంతా ఎర్ర సముద్ర ప్రవాహంలా మారింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, ఇతర జిల్లా కార్యదర్శిలు ఆముదాల మల్లారెడ్డి, పుప్పాల శ్రీకాంత్, జిల్లా

కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్, బొట్ల శేఖర్, సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, కోడేపాక యాకయ్య, జోగు ప్రకాష్, భూక్యా చందు నాయక్, సుంచు విజయేందర్, బెల్లంకొండ వెంకటేష్, ఉపేందర్, నరేందర్, చిట్యాల సోమన్న, ఎండి షబానా, పొదల నాగరాజు, ఎండి అజారుద్దీన్, మండల కార్యదర్శిలు మునిగెల రమేష్, సాదం రమేష్, ప్రదర్శన ముందుభాగాన నిలిచారు. గుండెబోయిన రాజు, గంగాపురం మహేందర్, మాచర్ల సారయ్య, బొడ్డు కర్ణాకర్, ప్రజ్ఞాపూర్ నర్సింహులు, పాండ్యాల అంజయ్య, ఇంటి వెంకట్ రెడ్డి , చిల్లుమల్ల భాస్కర్, చందు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి దడిగా సందీప్, ధర్మ బిక్షం, రజక వత్తి దారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఏదునూరి మదర్, వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, మరిగడి మాజీ సర్పంచ్ రామవత్ మీట్యా నాయక్ ప్రజా ప్రదర్శనలో పాల్గొనగా .. పీఎన్ఎం కళాకారుల డప్పు చప్పుళ్ళు, మహిళల కోలాటాలు, ఆట, పాటలతో అలరింపజేశ్వారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం డిసెంబర్ 28, 2024
www.navatelangana.com



మీడియా వాస్తవాలను వెలికి తీయాలి

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలో..

జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను మరుగున పెట్టకుండా మీడియా వాస్తవాలను వెలుగులోకి తేవాలని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ధైర్యంగా జర్నలిస్టులు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని 'నవతెలంగాణ' తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ మీడియా రావడంతో నేడు ఫ్రంట్ మీడియా అనేక ఇబ్బందులను సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. సమర్థవంతమైన జర్నలిస్టులుగా కృషి చేస్తూ ప్రత్యేక కథనాలను ప్రజలకు అందించాలని సూచించారు. నవతెలంగాణ లాంటి పత్రిక లాభాల కోసం కాకుండా అనుదినం జనస్వరంగా జర్నలిస్టులు కృషి చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారి కోసం యాజమాన్యం కనీస వేతనం అమలు చేయాలని కోరారు. అప్పుడే అవినీతి అక్రమాలు అన్యాయాలను వెలుగులోకి తీయడానికి జర్నలిస్టులు తన పాత్రను నిర్వహిస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో జర్నలిస్టులకు సరైన న్యాయం జరుగుతుందని భావిస్తున్నామన్నారు. అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇంటి స్థలాలు వచ్చేలా తమవంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మోహన్‌రావు, వి దేవేందర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ జిన్న లచ్చయ్య, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు బెస్త సంజీవరావు, ఫీల్డ్‌అసిస్టెంట్ రాయల రవి, కారోబార్ అలవాల యాదగిరి, వివిధ సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.



మిషన్ భగీరథ పైప్‌లైన్ వేయాలి

మాజీ వార్డ్ కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ

నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణంలోని 30వ వార్డు పరిధిలో ఉన్న దళిత కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్లు వేయాలని మాజీ వార్డు కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మ కోరారు. శుక్రవారం పట్టణంలోని 30వ వార్డు పరిధిలో హనుమంతరావు నగర్ కాలనీ బావి దగ్గర పైప్‌లైన్ పగిలి వరదలుగా నీరు పోతుండగా సీపీఐ(ఎం) బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ దళితవాడల్లో మిషన్ భగీరథ పైపులు వేయకపోవడం వలన పాత పైపులకు కలెక్షన్ ఇవ్వడం వల్ల ఎక్కడి పైపులు అక్కడే పగిలిపోవడం వల్ల నీరు వరదలుగా పారుతుందన్నారు. మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్ పట్టించుకోకపోవడం వలన వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరిష్కరించని ఎడల 30వ తారీఖున జరిగే ధర్నాలో మున్సిపల్ ఆఫీసు ముట్టడి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) వన్ శాఖ కార్యదర్శి మాదాస్ రాజు, శాఖ కార్యదర్శి జక్కుల స్వరూప, అంబాల రేణుక, శేషం కలమ్మ మాదాసి రమణ, తిప్పర్తి మిన్నమ్మ, బత్తుల సుమలత, తప్పెట్ల ఉపేంద్ర, మట్టేయకమ్మ గులోతు రాములు, చాగంటి వీరన్న, వర్ల కృష్ణ, కొమ్మెర రమేష్, కొమిర సామేలు, తుడుం సందీప్, సురుగు జంపయ్య, వేమూరు సందీప్ పాల్గొన్నారు



సన్న ధాన్యానికి రూ.3300ధర ప్రకటించాలి

బోనస్‌ను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలి

ఏఐకేఎంఎస్ అధ్యక్ష, కార్యదర్శులు పొమ్మయ్య, బాబన్న

నవతెలంగాణ-బయ్యారం

ప్రభుత్వం సన్న ధాన్యానికి 3300 రేటు ప్రకటించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొమ్మయ్య, బాపనలు అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంటా పెట్టిన వెంటనే రైతులకు బిల్లులు ఇవ్వాలని, బోనస్ కూడా తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అకాల వర్షం వలన నష్టపోయిన ధాన్యానికి ధర రేటు తగ్గించవద్దని అన్నారు. రైతుల దగ్గర కాంట పెట్టినప్పుడు రైతులపై ఎలాంటి భారం మోపవద్దని తెలిపారు. రైతులకు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలని, రైతుల ఖాతాలో రైతుబంధు వెంటనే జమ చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, బాలయ్య, చిట్టిబాబు, గణేష్, రమణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నగూడురు పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

నవతెలంగాణ-చిన్నగూడూరు

వార్షిక తనిఖీల్లో భాగంగా చిన్న గూడూరు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం డీఎస్పీ కృష్ణకిషోర్ తనిఖీ చేశారు. రికార్డులు, రిసెప్షన్, వాహనాల పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎళ్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి సేవలు అందించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ఆయన వెంట మరిపెడ సీఐ రాజ్‌కుమార్, ఎస్ఐ ఝాన్సీ, స్టేషన్ స్టాఫ్ ఉన్నారు.

రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కొత్త రెవెన్యూజీస్ట్ విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 28న పార్టీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఆలకుంట సాయన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మిషన్ భగీరథ పాల కేంద్రం సమీపంలో సంబంధిత సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పోస్టర్ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో తోరూర్ డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు జాటోత్ బిక్షపతి, మరియు తొర్రూర్ మండల నాయకులు లింగాల లింగాచారి, వల్లపు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర కేజీబీవీ ఇన్‌చార్జిగా శేషావల్లి

ప్రత్యామ్నాయ ఏర్పాట్ల దిశగా విద్యాశాఖ

నవతెలంగాణ-పెద్దవంగర



వడ్డెకొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శేషావల్లి, కేజీబీవీ ఇన్చార్జి ఎస్ఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ఆమె విధుల్లో చేరనున్నట్లు ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 10 నుండి కేజీబీవీ ఉపాధ్యాయులు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మె బాటపట్టారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యాశాఖ ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి ఇంచార్జి ఎస్ఓను నియమించినట్లు తెలిపారు.అవసరమైతే ప్రభుత్వ ఉపాధ్యాయులతో, లేదా ఇతర తాత్కాలిక ప్రాతిపదికన కేజీబీవీ పాఠశాలకు టీచర్లను నియమించి, తరగతుల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎంఈవో తెలిపారు.

ఈ నెల 30న సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా

సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న మున్సిపాలిటీ ముందు నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కోసం ఎన్నో ఉచిత హామీలు ఇచ్చి వాటి పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామనిహామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని హామీలను మాత్రమే అమలు చేస్తుందని, ఇచ్చిన హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లగా అధికారంలో ఉండి రాష్టాలకు రావాల్సిన నిధులను పక్కదారి మళ్లించి నిరుద్యోగులకు మొండి చేయి చూపిస్తుందని తీవ్రంగా విమర్శించారు. మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని, ఆర్థిక పరిస్థితులతో దేశం వెనుకబడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో జమిలి ఎన్నికల పేరుతో కొత్త డ్రామా వేస్తుందని ఎద్దేవా చేశారు. ఇలాంటి స్వార్థ రాజకీయ పాలన వల్ల దేశానికి నష్టం వాటిల్లుతుందని వెల్లడించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 500వందల కోట్ల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో ఉన్న సమస్యలపై సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న పట్టణంలోని మున్సిపాలిటీ ఆఫీసు ముందు మహాధర్నా చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి



వర్గ సభ్యులు సూర్లపు సోమయ్య, ఏరియా శాఖ కార్యదర్శి లు అన్వేష్, ఉమారాణి, అనూష, గోపీచంద్, శ్రావణి, తేజావత్ నీల, బేబీ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) వన్‌టౌన్ ఆధ్వర్యంలో...

పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న నిర్వహించే మున్సిపల్ ముట్టడిని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు పిలుపునిచ్చారు. గిరిప్రసాద్ నగర్ శాఖ సమావేశం బొమ్మరి నాగేష్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు మాట్లాడుతూ స్థానిక సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని మొదలుపెట్టి 36వార్డుల్లో ప్రతి ఇంటికి సీపీఐ(ఎం) నాయకులు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి మున్సిపల్ ముట్టడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నల్ల మాస వెంకన్న గుమాకర్ నిర్మల సావిత్ర వినయ్ ప్రభాకర చారి వెంకటేష్ రాము పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు మన్మోహన్‌సింగ్

మాజీ ప్రధానమంత్రి మృతికి ఎంపీ సంతాపం

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ సంతాపం తెలిపారు. మన్మోహన్‌సింగ్ భౌతిక కాయానికి సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి బలరాంనాయక్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. ఆయన మరణంతో భారతదేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు.

గార్ల : అనారోగ్యంతో మృతి చెందిన దేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి స్థానిక నెహ్రూ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ దేశ ప్రధాని చేసిన కృషి, చేపట్టిన సంస్కరణలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్ లాల్, జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, నాయకులు బానోత్ రవి, బి.నాగేశ్వరరావు,బి.హతిరాం, యాకూబ్ పాషా,మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్ తదితరులు ఉన్నారు.

పెద్దవంగర : దేశ ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడిగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చరిత్రలో నిలిచిపోతారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలకు ఆయన పెద్దపీట వేశారని



కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, ఏఎంసీ కొడకండ్ల డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళిగౌడ్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్‌గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ జాను, గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య అంజయ్య, బానోత్ వెంకన్న, అంజయ్య, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంరూరల్ : భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి భారతదేశానికి తీరని లోటు అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేశారు. కేసముద్రం మార్కెట్ యార్డులో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దసనాయక్, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న,డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,బండారు దయాకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్స్ వోలం రమేష్, ఎండీ అయిబ్ ఖాన్, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దమరకొండ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్, మాజీ ఉప్ప సర్పంచ్ వెంకన్న పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

పంచాయితీ సిబ్బంది టోకెన్ సమ్మె ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది తమ డిమాండ్లు నేరవేర్చాలని కోరుతూ స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు చేపట్టిన టోకేన్ సమ్మెను ఆయన ప్రారంభించారు. ముందుగా మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మారపు సుధాకర్‌లతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, 51వ నెంబర్ జీవోను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే అనేక రూపాల్లో ఉద్యమాలు చేసి నేడు, రేపు టోకేన్ సమ్మెకు దిగామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేని యెడల జనవరి 4 తర్వాత ఎపుడైనా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు యాలాద్రి, వీరన్న, శౌరి, సురేష్, మల్సూర్, ఐలయ్య, మల్లయ్య, సువర్ణ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

గార్ల : గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు.టోకెన్ సమ్మెను శుక్రవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు వారి సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని



హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్యకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి కార్మికులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిడమర్తి దాస్, రమేష్, దస్తగిరి,నరేష్, ప్రభాకర్, సాయి,అశోక్, శ్రీను, వీరాస్వామి తదితరులు ఉన్నారు.

మరిపెడ : తెలంగాణ గ్రామపంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు ఎస్‌కె జానీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో రెండ్రోజుల సమ్మెను ఆయన ప్రారంభించారు. ముందుగా భారత ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి సంతాపకంగా రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ నివాళులర్పించారు. రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ పిలుపు మేరకు 27,28 రెండు రోజులు రాష్ట్రవ్యాప్తంగా టోకెన్ సమ్మె చేయాలని పిలుపునిచ్చిందని తెలిపారు.

కేసముద్రం రూరల్ : రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం ఎదుట సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి వెంకటేశ్వర్లు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. వెంటనేకార్మికుల పెండింగ్, వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్

మాజీ సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని జిల్లా తాజా మాజీ సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్ నాయక్ కోరారు. శుక్రవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి మాజీ సర్పంచులు వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా తక్షణమే సర్పంచుల బిల్లులు చెల్లించాలని, సర్పంచులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనివిధంగా సర్పంచులు తమ సొంత డబ్బులను వెచ్చించారని, సర్పంచ్‌లకు నేటి వరకు బిల్లులు చెల్లించకుండా పాలకులు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. పెండింగ్ బిల్లుల ఫలితంగా అప్పుల పాలై సర్పంచులు అనేకమంది రాష్ట్రంలో ఆత్మహత్యలు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల సాయిలు, బొబ్బ వెంకటరెడ్డి, గణేష్, ఇస్లావత్ నరేష్, మేడి శారద, మాల్సూర్ గుట్టయ్య, గుగులోత్ రెడ్యానాయక్, బాలునాయక్,



రాంచందర్, దామునాయక్, కిషన్‌నాయక్, వీరన్న, భూక్యా భాస్కర్ పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామ పంచాయతీలో పని చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం సర్పంచ్‌ల అధ్యక్షులు ప్రభాకర్, హుస్సేన్ నాయక్, రాజు, శ్రీవాణి, రవీందర్‌రెడ్డి, సరిత, రమేష్ పాల్గొన్నారు.



108 అంబులెన్సులో ప్రసవం

తల్లీబిడ్డ క్షేమం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని కల్వల గ్రామ శివారు వనాల కుంట తండాకు చెందిన ధరావత్ కవితకు పురిటి నొప్పులు అధికం అవడంతో 108కి సమాచారం ఇవ్వగా సమీపంలో ఉన్న కేసముద్రం అంబులెన్స్ వేరొక అత్యవసర కేసులో ఉన్నందున తొర్రూర్ 108అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో హుటాహుటిగా 108 వాహనం గర్భిణి వద్దకు చేరుకొని మహబూబాబాద్ ప్రాంతీయ దావాఖానకు తరలించే క్రమంలో మార్గ మధ్యలో ప్రసవించింది. దీంతో 108 సిబ్బంది ఈఎంటీ రఘు, పైలట్ గంజి నవీన్‌కు కవిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.



తలనీలాల వేలం పాట రద్దు

నవతెలంగాణ-కురవి

మండల కేంద్రంలోని శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవస్థానం తలనీలాలు, కొబ్బరికాయలు పాటలను శుక్రవారం 27న నిర్వహించారు. అయితే తలనీలాల పాట తక్కువ పాడటంతో దేవస్థాన అభివృద్ధికి పాట సరిపడలేదని దేవాలయ ఈవో సత్యనారాయణ తలనీలాల పాటలు రద్దు చేస్తూ ఎండోమెంట్ కమిషనర్ పంపిస్తున్నట్లు తెలిపారు. కాగా కొబ్బరికాయల పాటను మహా శివరాత్రికి వేములవాడకు చెందిన కాంట్రాక్టర్ సిద్ధార్థచంద్ రూ.19లక్షల 20వేల పాటను దక్కించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ ఇన్‌స్పెక్టర్ ఎం.నిమిత్త, దేవాలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, దొంగల జనార్దన్, ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రావణపు సత్యనారాయణ, క్లర్క్ రవికుమార్, సమ్మయ్య, యూడీసీ జగన్, కంప్యూటర్ ఆపరేటర్ విజయలక్ష్మి, పాటదారులు భక్తులు పాల్గొన్నారు.



నాయీబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం

నాయీబ్రాహ్మణ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దాసరి యాకయ్య, ఉపాధ్యక్షులు మద్దికుంట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మద్దికుంట్ల శ్రీను, కోశాధికారిగా దాసరి సతీష్, ప్రచార కార్యదర్శిగా ఏలూరు నరేష్, డైరెక్టర్‌గా దాసరి సతీష్ ఎన్నుకున్నట్టు తెలిపారు.



వైభవంగా అయ్యప్ప పంబారట్టు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప మాలదారులు మండల పూజ ముగింపు ఉత్సవాలలో భాగంగా దేవాలయ గర్భగుడి నుండి ఉత్సవ విగ్రహాన్ని ఏకశిలా పదినిమిట్టాంబడి నుండి తీసుకువచ్చి ఊరేగింపు రథంపై ప్రతిష్టించారు. ఈ మేరకు పంబారట్టు జల క్రీడ కేసముద్రం చెరువులో కన్నుల పండుగగా నిర్వహించారు. జలక్రీడను కేసముద్రం ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రధాన తాంత్రివర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములతో నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కేసముద్రం మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవ సొసైటీ అధ్యక్షులు వోలం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పాలేపల్లి యాకుబ్‌రెడ్డి, కోశాధికారి బోగోజు నాగేశ్వరా చారి, సీనియర్ గురు స్వాములు, గురు స్వాములు పాల్గొన్నారు.



క్వారీ గుంతలో పడి యువకుడి దుర్మరణం

పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కడెం హరీష్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి హరీష్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా సంబంధిత క్వారీ యజమాన్యంతో ఫోన్లో మాట్లాడి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ అంజయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, ఎన్నమనేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ డొనుక ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలో వివిధ గ్రామాలలో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలకేంద్రానికి చెందిన చింతకింది నగేష్ కుమారుడైన చింతకింది రమేష్-శ్రావణి,ఇస్సిపేట గ్రామానికి చెందిన గాజుల నాగరాజు-రమ్య,ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఎరుకల నరసింహారెడ్డి- దివ్య రెడ్డి, వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వివాహ శుభకార్యానికి హాజరైన ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర జడ్జి



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన రెవెన్యూ ఉద్యోగి చెట్టుపెల్లి బిక్షపతి కుమారుడు చెట్టిపెల్లి రామకృష్ణ వివాహానికి శుక్రవారం చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన జడ్జి సైలేష్ కుమార్, ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డిఇ పులుసం నాగేశ్వరరావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారు ఆయురారోగ్యాలతో కలకాలం విరజిల్లాలని ఆశీర్వదించారు. వారి వెంట విద్యుత్ శాఖ ఉద్యోగి లైన్మెన్ మెడిశెట్టి రమణయ్య, మాజీ ఎంపిటిసి దానక నర్సింగరావు, మహిళలు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గణపురం మండలంలో జోరుగా 'కల్తీ' దందా..?



పట్టించుకోని అధికారులు !

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని కిరాణా షాపుల్లో జోరుగా కల్తీ దందా కొనసాగుతుంది. ఉప్పు, పప్పులు, నూనెలు ప్రతి నిత్యవసర వస్తువులు కల్తీది ఇస్తూ వినియోగదారులను మోసగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కిరాణా షాపు లను తనిఖీ చేసే అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపో వడంతో కల్తీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోందని తెలిసింది. వస్తువుకు కొనుగోలుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలనే నిబంధనలు ఉన్నప్పటికీ తెల్ల పేపర్ మీద బిల్లులు వేసి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న పరిస్థితి. ఈ సంవత్సరం ప్రభుత్వం డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయం అనే థీమ్‌ను ప్రకటించినా ప్రజలకు అవగాహన లేకపో వడం, అధికారులు కూడా ప్రచారం నిర్వహించక పోవడంతో వ్యాపారులు మోసాలకు పాల్పడుతు న్నారు. వ్యాపారస్తుల వద్ద అధికారులు నెలనెలా మామూల్లు తీసుకొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు కాంటాల్లోనూ భారీగా మోసం జరుగుతుంది. ప్రతి కేజీకి 50 నుండి 100 గ్రాములు తూకంలో మోసం చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నా రని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతున్నారు. తూనికలు కొలతల అధికారులు మొక్కు బడిగా తనిఖీలు చేసి వదిలేయడం పరిపాటిగా మారడం గమనార్హం. సంబంధిత అధికారులు పర్యవేక్షించి గణపురం మండలంలో జరుగతున్న కల్తీ వ్యాపారాన్ని అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కల్తీ పప్పులతో ఇబ్బందులు పడ్డాం

కిరాణా షాపుల్లో నాసిరకం పప్పుల వల్ల పప్పు ఉడుకక చాలా ఇబ్బందులు పడ్డాం కిరాణా షాపు వారు నాసి రకం వస్తువులు తీసుకువచ్చి ప్రజలను మోసం చేస్తున్నారు దీనిని అరికట్టవలసిన అవసరం ఉంది.



-దొడు రమేష్, మైలారం

చర్యలు తీసుకోవాలి

కిరాణా షాపులు, చాపల మార్కెట్ బియ్యం షాపుల్లో తూకంలో మోసం చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. కేజీకి 100 గ్రాములు తక్కువ జోకుతున్నారు. అధికారులు చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పులిరావృతం రాకుండా చూడాలి



-నడిగొట్టి రాములు, నగరంపల్లి



సమగ్ర శిక్షా ఉద్యోగస్తులకు పే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలి

పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు, నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలో విద్యార్థులు సర్వోతోముఖాభివ ద్ధి చెందడానికి క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగస్తులను తక్షణమే పే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలనీ పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పిఆర్టియు టీఎస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో విద్యాశాఖకు అనుబంధంగా ఉన్న సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు శుక్రవారం పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పిఆర్టియు టీఎస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతును ప్రకటించారు. ములుగు జిల్లా కేంద్రం యందు 18వ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా భారతదేశం 13వ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని మౌనవ్రతం పాటిస్తూ నివాళులర్పించారు. సమగ్ర శిక్షా ఉద్యోగస్తులను తక్షణమే పే స్కేల్ ఇచ్చి రెగ్యులర్ చేయాలని అందుకుగాను ముఖ్యమంత్రి దృష్టికి ఉద్యోగస్తులు ప్రధాన డిమాండ్లు తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు యాకూబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ మందల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి, ములుగు మండల అధ్యక్షులు సానికొము ముకుంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి శివప్రసాద్, నల్లబెల్లి మండల అధ్యక్షులు లక్కిరెడ్డి మహేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు అంగోత్ రాజు, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు ప్రమీల పాల్గొన్నారు.



గుర్రం సమ్మయ్య కుటుంబానికి రూ. 35వేలు ఆర్థికసహాయం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న గుర్రం సమ్మయ్య ఇటీవల గ్రామ పంచాయతీ పనులు ముగించుకొని వెళ్తుండగా ఎద్దు పొడవడంతో తీవ్ర రక్తస్రావానికి గురై ఈనెల19న మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే మృతుని కుటుంబానికి రూ.10 వేలు గ్రామ పంచాయతీ నిధుల నుంచి, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం సహాయక నిధి నుంచి రూ.20వేలు, ఎడ్లపల్లి పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి వ్యక్తిగతంగా రూ.5వేలు, మొత్తం రూ.35 వేలు శుక్రవారం సమ్మయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి పంచాయతీ కార్యదర్శి ఎం. భాస్కర్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ కార్యాదర్శుల సంఘం నుండి కర్ణాకంటి నరేష్, కారోబార్ కనుకుల శ్రీకాంత్,జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



భాదిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- మహదేవపూర్

మహాముత్తారం మండలం యామన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కల్వచర్ల రాజు తండ్రి లస్మయ్య ఇటీవలే మరణించారు. శుక్రవారం వారి దశదిన కర్మ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం మండల అధ్యక్షులు పూర్ణ చందర్, బీజేపీ నాయకులు సంపత్, దుర్గం తిరుపతి, డోలి అర్జయ్య శ్రీశైలం, శ్రీకాంత్, బీజేపీ నాయకులు ఉన్నారు.

సమ్మయ్యకు నేడు గౌరవ డాక్టరేట్ ప్రదానం

సీనియర్ జర్నలిస్టుకుదక్కిన పురస్కారం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి సమ్మయ్య గౌడ్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేయనున్నట్లు ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ అం డ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ న్యూఢిల్లీ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. జర్నలిస్ట్ రచయిత తాళ్లపల్లి వెంకట సమ్మయ్య గౌడ్ శనివారం రాజధానిలో గౌరవ డాక్టరేట్ ఘణ పురస్కార అదుకోనున్నారని శుక్రవారం ఏషియన్ వేదిక కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ(న్యూఢిల్లీ) ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ప్రకటనలో తెలిపారు. పాత్రికేయుడిగా పనిచేసే ఆయ నకు ముషీరాబాద్(హైదరాబాద్) సిటీకల్చరల్ ఆడిటోరియం వేదికపై అరుదైన డాక్టరేట్ అందుకోనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురంమండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సమ్మయ్యగౌడ్ మూడు దశాబ్దాలకు మించి వివిధ పత్రికలకు అంకితభావం సేవలందించారు. ఆయనను గుర్తించి తమ సంస్థ సత్కారం చేస్తున్నదన్నారు ఆకుల మహేందర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయన సత్కారం అందుకోనున్నారని తెలిపారు. చారిత్రిక గణపురం కోటగుల్లు కాకతీయ కళాక్షేత్రం పైచేసిన వ్యాస రచనకు నాటి ఉమ్మడి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, నేటి ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుచే ప్రశంసలందుకున్నారు.

గౌడ సంఘం నాయకులు పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు రేషన్ డీలర్ పైడిపల్లి స్వామి గౌడ్, రమేష్‌గౌడ్ తల్లి ప్రమీల అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందింది. టేకుమట్ల గౌడ సంఘం నాయకులు మృతురాలి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండలం గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల రామక ష? గౌడ్, పెద్దంపల్లి, పంగిడిపల్లి, వెలిశాల గౌడ సంఘం అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, నాయకులు బొల్లికొండ రాజయ్య, పైడిపల్లి రాజయ్య, నాగపురి మల్లయ్య, కమ్మకొని రాజయ్య, వినవేని శంకర్, ఓదెలు, కొయ్యల చిరంజీవి, చందు, బొంగోని సురేష్, పల్లె రమేష్, పైడిపల్లి కిరణ్, బొంగోని నరేష్, కొయ్యల రాము, పైడిపల్లి రామ్మూర్తి, దేశిని రాయమల్లు, పైడిపల్లి సతీష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు..

న్యాయం జరిగేలా దర్యాప్తు ముమ్మరం చేయాలి

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

నవతెలంగాణ - ములుగు

దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలన్నారు. పిఎస్ పరిధి గ్రామాలని సందర్శించాలని, గ్రామ సభలని ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా మెడికల్ క్యాంప్ నిర్వహించాలని సూచించారు. కొత్తగా సీసీటీవలను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలలో ఎటువంటి అపశ్రుతులు జరగకుండా చూడాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మేడారం మినీ జాతర సందర్భంగా బందోబస్త్ ఏ



ర్పాట్లపై సమీక్షించారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ అజయ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేశ్, సిఐ పస్రా రవీందర్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్, సిఐ వెంకటాపురం బి కుమార్, ఎస్ఐలు రామకృష్ణ, సతీష్, కమలాకర్, శ్రీకాంత్ రెడ్డి, తాజుద్దీన్, సూరి, కృష్ణ ప్రసాద్, తిరుపతి, వెంకటేష్, డిసిఆర్బి ఎస్సై జగదీష్ పాల్గొన్నారు.

మావోయిస్టు కుటుంబ సభ్యులకు పరామర్శ

గోవిందరావుపేట : మండలంలోని మొద్దుల గూడెం గ్రామానికి చెందిన కొయ్యడ సాంబయ్య మావోయిస్టు కుటుంబాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ శబరిష్ పరామర్శించి ఆర్థిక సహాయం



అందించారు. పోరుకన్నా ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి కార్యక్రమంలో భాగంగా మావోయిస్టు రాష్ట్ర నాయకుడు కొయ్యడ సాంబయ్య ఎలియాస్ ఆజాద్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని బియ్యం, నిత్యవసర వస్తువులను అందించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రులు కుటుంబ సభ్యులైన భార్య పిల్లలు అందరికీ దూరంగా అక్కరకు రాని సిద్ధాంతాలతో సాధించేది ఏమీ లేదని అన్నారు. కష్టకాలంలో కుటుంబాన్ని ఆదుకోవడం మంచిదని లొం గిపోయిన వారికి ప్రభుత్వం ప్రకటించిన పారితోషకంతో ఉజ్వల భవిష్యత్తుకు రుణ సహాయం అందిస్తుందని అన్నారు. డిఎస్పి రవీందర్, సీఐ రవీందర్ ఎస్సై కమలాకర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇవ్వాలి

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

నిరుపేద వ్యవసాయ కార్మికులందరికి రూ.12 వేలు ఇవ్వాలని,లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని వ్యవసాయ కేర్మిక సంఘం నాయకుడు, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉపాధి హామీ ద్వారా వంద రోజులు పూర్తిచేసిన కూలీలకు రూ.12వేలు ఇస్తామని ప్రకటించడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ పథకంలో కేవలం ఉపాధి కూలీల మాత్రమే తీసుకుంటామని అనడం సరికాదన్నారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలు వ్యవసాయ కార్మికులు 40 లక్షలమంది ఉంటే కేవలం 15 లక్షల మందికి మాత్రమే ఈ పథకం వర్ధింపజేస్తామనడం నిరుపేదలను పథకానికి దూరం చేయడమేనన్నారు. ఉపాధి హామీ ఆధారంగా తీసుకుంటే మున్సిపాలిటీ పట్టణాల్లో ఉండే పేదలు ఈ పథకానికి దూరమైతారన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామాలలో భూమిలేని వారిని గుర్తించి వారికి భూమిలేని కార్డు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను సవరించి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఈ విషయంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

మన్మోహన్‌సింగ్ మరణం బాధాకరం

నవతెలంగాణ-మహదేవపూర్

సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్య లేకుండా నడిపిన సమర్థ నాయకుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని, అలాంటి గొప్ప మేధావిని కోల్పోవడం బాదాకరమని మహదేవపూర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు . ఆయన మ తి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహానుభావుడని, ఆర్థిక సంస్కరణలో ఆయన తీసుకొచ్చిన మార్పులను, సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు.

నేడు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల ప్రజాప్రషత్తు కార్యాలయంలో నేడు శనివారం ఉదయం 10 గంటలకు ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి1నుండి 20 2023 మార్చి 31- 2024 వరకు మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనుల నిమిత్తం ఈనెల 16 నుండి 27 వరకు జరిగిన సామాజిక స్థానిక బృందం నిర్వహించిన గ్రామసభల వివరాలపై ప్రజావేదిక ఉంటుందని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు సకాలంలో హాజరు కావాలని కోరారు.

మనం ఫౌండేషన్ అవార్డుకు 'ఫని శర్మ' ఎంపిక

నవతెలంగాణ-మహదేవపూర్

మనం ఫౌండేషన్ వారు అందిస్తున్న అవార్డుకు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థాన ఉప ప్రధాన అర్చకులు ఫని శర్మ(నగేష్) ఎంపికయ్యారు. దీంతో శుక్రవారం ఆయనను పలువురు అభినందించారు. నేడు అవార్డు అందుకుంటున్న సందర్భంగా దేవస్థానం ఉద్యోగులతో పాటు, ఆయన సొంత గ్రామం సూరారం గ్రామస్తులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభం

నవతెలంగాణ మహదేవపూర్

అపరాధ రుసుముతో ఓపెన్ స్కూల్ పదవ తరగతి బడి మానేసిన వారు) ఇంటర్ పదవ తరగతి పాసై కూడా డైరెక్ట్ గా కాలేజీకి వెళ్లలేని వారు) అడ్మిషన్స్ 30/12/2024 వరకు జరగనున్నాయి. ఆసక్తి ఉన్నవారు 7569975383... 6300854065 లో సంప్రదించాలని జెడ్‌పిఎస్ఎస్ బాయ్స్ సహ కోఆర్డినేటర్ బి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు



పెరటి కోళ్ల పెంపకంతో డ్వాక్రా మహిళలకు ఆర్థిక చేయూత

జిల్లా పశువైద్యాధికారి నరసింహులు

నవతెలంగాణ -తాడ్వాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఇంద్ర మహిళా శక్తి పథకంలో భాగంగా కొత్త కొత్త పథకాలు అమలు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూతనందిస్తుందని, అందులో భాగంగా ఇంటివద్దే స్వయం ఉపాధి ద్వారా మహిళలకు ఆర్థిక ప్రయోజనం పొందేలా పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఇందులో భాగంగా మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి బంజారా ఎల్లాపూర్, నర్సాపూర్(పిఎ) గ్రామాలలో శుక్రవారం పివి నరసింహరావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం - పశు పరిశోధన క్షేత్రం, మామునూరు ఆధ్వర్యంలో షెడ్యూల్ తెగల ఉప ప్రణాళిక లో భాగంగా రెండు గ్రామాలకు చెందిన 115 షెడ్యూల్డు తెగల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 2300 పెరటి కోడిపిల్లలు, వాటికి కావలిసిన దాణా తొట్టెలు, నీటి తొట్టెలను అందజేశారు. ములుగు జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కొమురయ్య, ఇంచార్జ్ అమరేశ్వరి హాజరై మాట్లాడారు. గ్రామీణ మహిళలు ఉచిత కోళ్ల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెరటి కోళ్ల పెంపకోను కుటీర పరిశ్రమగా చేసుకోవాలన్నారు. వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నరసింహులు, రాజశేఖర్, ఆఫీసర్ అమరేశ్వరి, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మరో ఉద్యమం ప్రారంభిస్తున్నాం...

ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి

నవతెలంగాణ -తాడ్వాయి



మా ఊర్లో మా రాజ్యం, మా ఉద్యోగాలు మాకు కావాలి, అమలు చేయా లని మరో ఉద్యమం ప్రారంభిస్తున్నట్లు ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి డిమాండ్ చేశారు. ఈ సందరరేగా శుక్రవారం విలేక రులతో మాట్లాడుతూ షెడ్యుల్ ప్రాంతంలో ఆదివాసీ ప్రజల విద్య, ఆరోగ్య, ఉపాధి, సామాజిక అభివ ృద్ధి కొరకు ఎర్పాటు చేసిన ఐటీడీఏ కార్యాలయం లో రాజ్యాంగం 5 వ షెడ్యుల్ అనుసరించి నియామకాలు, ఉపాధి అవకా శాలు కల్పించాల్సి ఉందన్నారు. దాన్ని తుంగలో తొక్కి నియామాకాలు ఇష్టా రాజ్యంగా చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ హక్కులను ఉల్లంఘన చేస్తూ గిరిజన ఆదివాసీ ప్రజలకు అందాలిసిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు మళ్లించడం సరికాదన్నారు. సిఆర్టి నోటిఫికేషన్ నియామకాలు జీవో 57 ప్రకారం చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పనీ చేసే ఉద్యోగులు గిరిజన సంక్షేమం కోసం కాకుండా, గిరిజనులకు వ్యతిరేకంగా వి ధులు నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. ఐటీడీఏలో ఉన్నా 29 శాఖలో ఉద్యోగాలు, రిజర్వేషన్ స్థానిక ఆదివాసీలకు అందే విధంగా చూడాలని, ప్రా జెక్ట్ అధికారిని కోరారు.లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. డిసెంబర్ 30న ఐటీడీఏ ఆదివాసి భవనంలో "మా ఉద్యోగాలు మా హక్కు"అనే అంశంపై సమావేశం నిర్వహిస్తున్నామని, ఆదివాసీ ఉద్యోగ సంఘాలకు, ప్రజా సంఘాలకు, రైతు సంఘాలకు, మహిళా సంఘాలకు నిరుద్యోగులకు, ప్రజలకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




డిప్యూటేషన్లు విరమించుకోవాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్ ప్రధానకార్యదర్శి ఏళ్ల మధుసూదన్

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయుటకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్టీయు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు శిరుప సతీష్ కుమార్ ఏళ్ళ మధుసూదన్ శుక్రవారం తెలిపారు. సమ్మె చేస్తున్న కస్తూర్బాగాంధీ విద్యాలయాల ఉపాధ్యాయినిల స్థానంలో, మండల విద్యా వనరుల కేంద్రాలలో పని చేసే సిబ్బంది స్థానంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపించి పనులు చేయించడం వారి పొట్ట కొట్టడమేనని ఇట్టి చర్యను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పదిహేడు రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించలేనంతవి కాదని ప్రభుత్వం త్వరగా స్పందించి సమ్మె విరమింపజేయించాలని రాష్ట్రంలో అత్యధికంగా శ్రమదోపిడీకి గురౌతున్నది ఈ ఉద్యోగులేనని, చేస్తున్న పనికి సమానమైన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వారు పనిచేస్తున్న పోస్టు యొక్క మూల వేతనం ఇవ్వాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మొదటి పీఆర్సీ సిఫారసు మేరకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, న్యాయమైన సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఏమాత్రం పట్టించుకోవటం లేదని ఆవేదన చెందుతున్నారు. ఆ క్రమంలోనే ఉద్యోగులు స్వఛ్ఛందంగా నిరవధిక సమ్మెకు దిగారు. కెజిబివి పాఠశాలల్లో పిల్లలకు విద్యాబోధన కుంటుపడింది శుక్రవారం నుండి సమ్మెను ఉధ తం చేస్తామని వారు ప్రకటించిన నేపథ్యంలో . ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ సీహెచ్ రఘుపతి

నవతెలంగాణ-ఖానాపురం

అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ఆన్లైన్ దోపిడీ పెరిగిపోయిందని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సిహెచ్ రఘుపతి అన్నారు. ధర్మరావుపేట గ్రామంలో శుక్రవారం రాత్రి సైబర్ నేరాలపై, మూఢనమ్మకాల అట్ల కళాజాత బృందాలతో ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. మండలంలో ప్రజలకు పూర్తి అవగాహన రావడంతో నేరాలు తగ్గాయని వెల్లడించారు. బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, మూఢనమ్మకాలు, ఆన్లైన్ మోసాల నియంత్రించడంతోపాటు, వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉద్దేశంతో కళాబృందంతోనే అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై రాజేష్, కానిస్టేబుల్స్ వీరస్వామి, సుమన్, ఎర్రన్నలతోపాటు పరువులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం డిసెంబర్ 28, 2024
www.navatelangana.com

నెక్కొండను వందశాతం మున్సిపాలిటీ చేసి తీరుతాం

అవగాహన రాహిత్యంతో మాజీ ఎమ్మెల్యే విమర్శలు : టీపీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీతోపాటు మరో ఐదు గ్రామాలను కలుపుకుని వందశాతం నెక్కొండ మున్సిపాలిటీగా చేసి తీరుతామని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. నెక్కొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అవగాహన రాహిత్యంతో మున్సిపాలిటీ ఏర్పాటు విషయం తెలియకుండానే మాట్లాడుతుండడం హస్యాస్పదమని, ఉపాధి హమీ పథకం కేవలం గ్రామీణ ప్రాంతాలకే పరిమితమనే విషయాన్ని తెలిసికూడా ప్రజలను తప్పుద్రోవపట్టించే మాటలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల ముందు దొంగ జీవోలను తెచ్చి ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తే తగిన గుణపాఠం నేర్పారని విమర్శించారు. దళితబంధు, కుట్టు మిషన్ల పేరుతో ప్రలోభపెట్టేందుకు యత్నించిన మాజీ ఎమ్మెల్యేపై విశ్వాసం లేకపోతేనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పట్టకట్టారన్నారు. సమావేశంలో రామాలయ కమిటీ ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, రఘు, సుబ్బారెడ్డి, అన్వర్, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణలో రాజకీయం తగదు

- విగ్రహ ఆవిష్కరణలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ జోక్యం చేసుకోరాదు
- గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగోటి యాదగిరిగౌడ్

నవతెలంగాణ-రాయపర్తి

బహుజన చక్రవర్తి సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణలో రాజకీయం చేయడం సరికాదని, స్థానిక ఎమ్మెల్యే ఎంపీ జోక్యం చేసుకోరాదని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొనుగోటి యాదగిరి గౌడ్ ఉపోద్ఘటించారు. శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ మాట్లాడుతూ బహుజన నాయకుడు సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ పార్టీలకు అతీతంగా చేయడం జరుగుతుందన్నారు. విగ్రహ విషయంలో కొందరు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని, అది సరైన పని కాదని హితవు పలికారు. రాష్ట్రంలో బలంగా ఉన్న కులం గౌడ కులమని తమతో కావాలని గొడవలకు దిగితే సహించేది లేదని హెచ్చరించారు. విగ్రహ ఆవిష్కరణలో ఇతరులు వారి పెత్తనం కోసం తమను ఇబ్బందులకు గురిచేస్తూ మానసికంగా గుండెలపై దెబ్బ తీస్తున్నారని బాధపడ్డారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలలో ద్వితీయ శ్రేణి నాయకులు గౌడ సోదరులే మాతో పెట్టుకుంటే తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ప్రఖ్యాతిగాంచిన లండన్ మ్యూజియంలో సర్దార్ పాపన్న గౌడ్ చరిత్ర ఉందని అంతటి చక్రవర్తి విగ్రహ ఆవిష్కరణ విషయంలో అందరూ సహకరించాలన్నారు. తమను ఇబ్బంది పెడితే 33 జిల్లాల్లో ఉన్న గౌడ సోదరులము ఏకమైతే పరిస్థితి తీవ్రంగా ఉంటుందన్నారు. సమావేశంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పత్తిపురం ఏకాంతం గౌడ్, కార్యదర్శులు తీగల లక్ష్మణ్ గౌడ్, జనగాం వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ రాంబాబు గౌడ్, జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, గడ్డమీద రమేష్ గౌడ్, పల్లె రాజు గౌడ్, చింతల రమేష్ గౌడ్, కోలా శ్రీను, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట



జాతీయ రహదారి డివైడర్‌ను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కేసు నమోదు చేయాలని రివల్యూ షనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్య దర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వ డిమాండ్ చేశారు. డివైడర్‌ను ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ అనుమతులు లేకుండా జాతీ య రహ దారిపై అక్ర మంగా తొల గించి నప్పటికీ సంబంధిత స్థానిక అధికారులు స్పందించక పోవడం దారుణ మన్నారు. ఒకవేళ జిల్లా అధికారుల అనుమతి ఉన్నట్లయితే నిరూపణ పత్రాలతో ప్రజలకు జవాబు ఇవ్వాలన్నారు. జాతీయ రహదారి మధ్యలో నిర్మించిన డివైడర్‌ను ప్రైవేటు వ్యక్తి ఎందుకు తొలగించవలసిన అవసరం వచ్చిందో అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. డివైడర్‌ను తొలగించిన వ్యక్తితో అధికారులు కుమ్మక్కైనట్లు అనుమానాలకు తావిస్తోందని, ఇప్పటికైనా జాతీయ రహదారిపై మధ్యలో నిర్మించిన డివైడర్‌ను తొలగించిన వ్యక్తిని గుర్తించి చట్టం ప్రకారం చర్యలు తీసుకొని యధావిధిగా డివైడర్‌ను తక్షణమే నిర్మించకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం

ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణంతో భారత దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మాజీ సర్పంచులు కందగట్ల నరహరి, విలాసాగరం వెంకటేశ్వర్లు, ఇండ్ల రవికుమార్, మండల సమన్వయ కమిటీ మెంబర్ ఆగపాటి రాజు, కందగట్ల నరహరి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజ్ భూకుమార్, మండల యూత్ అధ్యక్షులు గుగులోత్ రమేష్, సంధ్యారాణి, పులి సాంబయ్య, గుండేటి శ్రీకర్, ఆగపాటి రామకృష్ణ, గుండేటి రాజేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సంపేట : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశ ప్రజలకు తీరని లోటని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో మన్మోహన్‌సింగ్ మృతి పట్ల సంతాపం తెలిపారు. 1991లో నాటి దేశ ప్రధాని పీవీ నర్సింహారావు మన్మోహన్‌సింగ్ ఆర్థిక ప్రతిభవాలను గుర్తించి దేశ ఆర్థిక శాఖ మంత్రిగా చేశారని తెలిపారు. నాడు దేశం తీవ్ర ఆర్థిక క్లిష్ట పరిస్థితిలో ఉండగా మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలను అమలు చేసి గట్టెక్కించారన్నారు. తదుపరి ప్రధానిగా రెండు పర్యాయాలు దేశాన్ని సంస్కరణ బాటలో పయనింపజేసి అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. పరిపాలన దార్శకుడిగా మన్మోహన్‌సింగ్ ఆదర్శవంతమైన పాలనను అందించారని అన్నారు. ఆయన మృతి దేశ ప్రజలకు తీరని లోటని అన్నారు.

మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక సంస్కరణ నిపుణుడు

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక సంస్కరణ నిపుణుడిగా, దేశ ప్రధానిగా ప్రతిభావంతంగా పాలన అందించారని డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మన్మోహన్‌సింగ్ మృతి పట్ల ఆయన సంతాపం తెలుపుతూ దేశానికి 15వ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ రెండు దఫాలుగా సమర్థవంతమైన



పాలన అందించారని అన్నారు. ఆర్థిక సంస్కరణలను అమలు చేయడం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి పురోగ దిశలో తీసుకెళ్లగలిగారని ఆయన కొనియాడారు.

కాశిబుగ్గ : మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్‌సింగ్ తన ఆర్థిక విధానాలతో దేశంలో పేదరికాన్ని తగ్గించారని పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. శుక్రవారం నగరంలోని వెంకట్రామ జంక్షన్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ నాయకులు ఇనుగాల శరత్, ఎర్రం కమల్, పోలేపాక విశాల్ బాబు, దౌడు నాగరాజు, యాకూబ్, అమర్, కోగిల యాకూబ్, శ్రావణ్, సందీప్, అరుణ్, శారద, శ్రీదేవి, లావణ్య, స్వప్న, సరిత, సంధ్య పాల్గొన్నారు.

ఖానాపురం : ప్రపంచం మెచ్చిన ఆర్థికవేత్త, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ అన్నారు. బుధరావుపేట గ్రామంలో ప్రధాని మన్మోహన్ సింగ్ మతి పట్ల సంతాపం తెలియజేస్తూ, వారి చిత్రపటానికి పూలమాలవేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్, యూత్ నాయకులు బండారి వెంకన్న, చాట్ల నాగరాజు, ఎస్కే పాషా, ఎస్కే అక్రం, జిలాని, జానీ, లింగన్న, కుమార్, సర్దార్, బండి శ్యామ్, పాషా ,తరుణ్, వినయ్ రాజేందర్, శంకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : గొప్ప గొప్ప సంస్కరణలను తెచ్చిన మహనీయుడు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తుది శ్వాస విడవగా శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదుకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కష్టారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ పాల్గొన్నారు.

వర్ధన్నపేట : భారత మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి చెందగా వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో డా.మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలవేసి మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ మున్సిపల్ కౌన్సిలర్స్ సమ్మెట సుదీర్,మంచాల రామకష్ణ, జిల్లా నాయకులు ఎండి ఆఫ్సర్, పోశాల వెంకన్న,పట్టణ నాయకులు పెద్దూరి ప్రభాకర్, సిలివేరు శ్రీధర్ యాదవ్, ఎండి.అన్వర్, పులి శ్రీను,బెజ్జం పాపారావు,జన్ను బిక్షపతి, దుబ్బాక శివ,పాక సుజాత, ఎస్.కె షబ్బీర్, అరెల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలో మన్మోహన్ సింగ్ మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నెక్కొండ : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హఠాన్మరణం భారతదేశానికి లోటని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. నెక్కొండలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి నివాళులర్పించి సంతాపం ప్రటించారు. కార్యక్రమంలో రామాలయకమిటీ ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, రఘు, సుబ్బారెడ్డి, అన్వర్, మార్కెట్ డైరెక్టర్లు మహిపాల్‌రెడ్డి, బొమ్మరబోయిన రమేష్, సాయిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజం కోసం సీపీఐ వందేళ్ల పోరాటం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి

ఘనంగా సీపీఐ పార్టీ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-కురవి



అసమానతలు లేని భారతావని కోసం, ప్రజల హక్కుల రక్షణ కోసం ఎనలేని త్యాగాలు చేసిన వందేళ్ల ఘన చరిత్ర కలిగినది సిపిఐ మాత్రమేనని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్ర సిపిఐ 99వ ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ కార్యాలయంలో సుధాకర్‌రెడ్డి అరుణ పతాకాన్ని ఎగరవేసి పార్టీ శ్రేణులతో ప్రదర్శనగా అమరవీరుల స్థూపం నుంచి కార్మిక విగ్రహాల వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించి, లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచి, కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టి, ఆయా ప్రాంతాలలో భూస్వాముల ఆగడాలను దోపిడీని అరికట్టి అణగారిన వర్గాలను చైతన్యాన్ని నింపి, పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలు చేసిన సజీవమైన వందేళ్ళ ఘన చరిత్ర కలిగినది ఒక్క సిపిఐ మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, కురవి గ్రామ కార్యదర్శి తుర్క రమేష్, కన్నే వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, రవి, నర్సింగం గురవయ్య,బసవ కొమురయ్య, కే వీరన్న, నాగమణి మల్లమ్మ, బానోతు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దేశం మహోన్నత ఆర్థిక వేత్తను కోల్పోయింది

మన్మోహన్‌సింగ్‌కు మృతికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సంతాపం

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రముఖ ఆర్థికవేత్త, భారతదేశ రాజకీయ, దౌత్య రంగాలలో విశేషముగా కృషి చేసిన మహెూన్నత వ్యక్తి, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం, దేశానికి తీరని లోటని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం మన్మోహన్ సింగ్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. దేశ సాంఘిక-ఆర్థిక రంగాలకు ఆయన చేసిన కషి మరువలేనిదని, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.